నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 17-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:63 పేజీలు:6 వెల: రూ.1/-

పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలి : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 16: రాబోయే వందేళ్లకు సాగు, తాగు నీళ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాం. పునర్నిర్మాణం కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. 60 ఏళ్లలో ఎదుర్కొన్న అవస్థలు తొలగించేందుకు పునర్నిర్మాణం చేపట్టామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బీ ఫామ్ అందుకున్న నేపథ్యంలో సోమవారం ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజల ప్రధానమైన సమస్యలను తీర్చుకుంటూ వచ్చాం. ఒకప్పుడు తాగునీళ్ల కోసం బోర్లు, బావులు, బోరింగుల చుట్టూ తిరిగిన దుస్థితి ఉండేదని, ఆ సమస్యను పూర్తిగా రూపుమాపామని ఆయన పేర్కొన్నారు. నీటి సమస్యను తొలగించేందుకు ఇంటింటికి నల్లా నీళ్లు తెచ్చాం. దీక్షగా పనిచేసి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీటి కష్టాలను తీర్చామన్నారు. కాల్వలు లైనింగ్ చేసి సాగునీటి వ్యవస్థను ఆధునీకరిస్తామని చెప్పారు. పదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజల కళ్ల ముందున్నది. ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ గెలుపు కోసం కృషిచేయాలన్నారు.

సీఎం కేసీఆర్‌ను ప్రజలు మూడవసారి ఎన్నుకుంటారు : అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, అక్టోబర్ 16:గత 9 ఏళ్ల నుంచి రైతుల సంక్షేమం కోసం తెలంగాణ సీఎం కేసీఆర్ పని చేశారని, రైతులు కూడా సీఎం కేసీఆర్‌ను విశ్వసిస్తున్నారని, రైతుల కోసం కేసీఆర్ మొదలుపెట్టిన బీమా పథకాన్ని.. ప్రధాని మోదీ కూడా కాపీ కొట్టారని, ఇంత కన్నా విశ్వసనీయమైన అంశం ఏమీ ఉండదని, మూడవ సారి కూడా కేసీఆర్‌ను ప్రజలు సీఎంగా ఎన్నకుంటారని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఎన్ని సీట్ల నుంచి పోటీ చేస్తామన్న దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. తమ పార్టీ త్వరలోనే మ్యానిఫెస్టో ప్రకటించనున్నట్లు అసద్ అన్నారు. తమ అభ్యర్థుల వివరాలను కూడా వెల్లడించనున్నట్లు ఆయన చెప్పారు.

విషాదం..గోదావరిలో నీట మునిగి ఇద్దరు మృతి

కాళేశ్వరం, అక్టోబర్16: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కాళేశ్వరంలోని గోదావరి నదిలో నీట మునిగి ఇద్దరు మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మహా రాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరివంచ గ్రామానికి చెందిన చిలుముల సురేశ్(32), సిరివంచ తాలుకాలోని రంగధాంపల్లికి చెందిన కోనం రామేశ్వర్(18) కలిసి శనివారం అమావాస్య రోజున కాళేశ్వరంలోని వీఐపీ ఘాట్ వద్ద ఉన్న గోదావరి నదిలో రాత్రి పుట స్నానాలకు వచ్చి గల్లంతయ్యారు.

సోమవారం అటుగా వెళ్లిన భక్తులు, గ్రామస్తులకు మృతదేహాలు కనబడడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్‌రావు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి, మృతుల వద్ద ఉన్న ఆధార్ కార్డుల ఆధారంగా వారి కుటుంబాలకు సమాచారం ఇచ్చారు. అనంతరం గంగపుత్రుల సాయంతో మృతదేహాలను బయటకు తీసి మహదేవపూర్ దవాఖానకు తరలించారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచరణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హమాస్‌ను మట్టుబెట్టడమే లక్ష్యంగా దాడులు కొనసాగిస్తాం : ఐడీఎఫ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ స్థావరాలను నేలమట్టం చేయడంతో పాటు ఉగ్రసంస్థ విధ్వంసం దిశగా తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రక్షణ దళాల (ఎఆఈ) ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ పీటర్ లెర్నర్ స్పష్టం చేశారు.అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడులకు దిగినప్పటి నుంచి ఉగ్ర సంస్థ లక్ష్యంగా ఐడీఎఫ్ వందలాది దాడులతో విరుచుకుపడిందని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో పాటు తమ పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడేందుకు గాజా స్ట్రిప్‌ను వేదికగా చేసుకునేందుకు హమాస్‌ను అనుమతించబోమని అన్నారు.

హమాస్ సామర్థ్యాలను, దాని మౌలిక వసతులను ధ్వంసం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన తర్వాత తాము ఉగ్రసంస్థ లక్ష్యంగా పదిరోజుల నుంచి దాడులు చేపడుతున్నామని, ఇజ్రాయెల్ పౌరుల భద్రతను పునరుద్ధరించే దిశగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. తామిప్పటికే పలువురు ఉగ్రవాదులతో పాటు హమాస్ నేతలను హతమార్చామని వెల్లడించారు.

ఆహ్వానం! స్వాగతం!!

విశాలాక్షి వృద్ధుల ఆశ్రమం & విశాలాక్షి సాహిత్య మాసపత్రిక

వార్షికోత్సవ సంబరాలు

కథ, కవిత, బిట్ కథ, కార్టూన్ పోటీ విశేతలకు బహుమతి ప్రదానం

గౌరవ అతిథి:
శ్రీ కాకాని గోవర్ధన రెడ్డి గారు
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామాత్యులు

సభాధ్యక్షులు:
శ్రీ అమరావతి కృష్ణారెడ్డి గారు
25 కళా సంస్థల అధ్యక్షులు

విశిష్ట అతిథి:
శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు గారు
పూర్వ ఐఏఎస్ & ప్రముఖ సాహితీ వేత్త

తృతీయ అతిథి:
శ్రీ ఎమ్మె రామిరెడ్డి గారు
ప్రముఖ రచయిత

విశాలాక్షి పురస్కార స్వీకర్తలు:
డా॥ పాలంకి రాధిక, M.A., Ph.D.,
వి.ఆర్. కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపాల్
శ్రీ చలంచర్ల భాస్కర రెడ్డి
తెలుగు భాషోద్యమ నాయకులు

వేదిక : బొమ్మహాళి, మిద్దెపైన A.C. హాలు, వెల్లూరు.
తేది 29-10-2023 ఆదివారం సా॥ గం॥ 6.05 నిలకు

మామిడిపూడి రామకృష్ణయ్య గారి స్మారకంగా వెలువడుతున్న విశాలాక్షి విరజాజులు కార్యాన్న సంకలనం ఆవిష్కరణ జరుగుతుంది

కోసూరు రత్నం, నిర్వాహకులు, పల్లపర్ | ఈతకోట సుబ్బారావు, సంపాదకులు

నేటి కందం- నేటికి అందం

సేవలు చేసి తెరిస్సా-
దివెన లందించి-పరమ దివ్యత్వంబున్
జీవిత మందున జూంద న-
పావన నోబెల బహుమతి ప్రాప్తం బయ్యెనో!!

(అక్టోబర్ 17 మదర్ థెరిస్సాకు నోబెల్ బహుమతి ప్రకటించిన రోజు...)

-రాధశ్రీ
సెల్:9494481210

కాంగ్రెస్ మళ్లీ కౌలు రైతుల దుకాణం మొదలు పెట్టింది : సీఎం కేసీఆర్

జనగామ, అక్టోబర్ 16: కాంగ్రెస్ పార్టీ మళ్లీ కౌలు రైతుల దుకాణం మొదలుపెట్టిందని.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటోందని సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'మళ్లీ కొత్త వాళ్లు వస్తే ఇబ్బంది అవుతుంది. నేను చెప్పిందానిపై ఆలోచన చేయాలి. నేను ఏం చెప్పినా ధైర్యంగా చెబుతా. రైతుల భూములు, దానిపై హక్కులు రైతులకు ఉండాలని వాదించింది నేను. నేను మీకు ఒక అధికారం ఇచ్చాను. గతంలో వీఆర్వో ఒకటి రాస్తుండే. గిర్దావరి మరొకటి రాస్తుండే. నాయబ్ తహసీల్దార్ ఇంకోటి, ఎమ్మార్వో ఇంకోటి.. ఆర్డీవో ఇంకోటి.. జాయింట్ కలెక్టర్ కోర్టుకు వెళ్తే.. ఆయన ఒకటి రాస్తడు. దానిపై కలెక్టర్, దానిపై సీసీఎల్ఏ, దానిపై రెవెన్యూ సెక్రెటరీ.. రెవెన్యూ మంత్రి.. ఇవన్నీ కోర్టులుంటుండే. ఇందులో ఎవరికి కోపం వచ్చినా కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లు మళ్లీ రైతు మునిగిపోతుండే. నేను కూడా కాపోన్ని కాబట్టి.. నేను వ్యవసాయంలోనే పుట్టినోడిని కాబట్టి.. రైతుల తెలుసుకాబట్టి ఒక పని చేసిన పెట్టాను. గవర్నమెంట్ దగ్గర తహసీల్దార్లకు, కలెక్టర్లకు, ఆర్డీవోలకు, రెవెన్యూ మంత్రులకు ఉండే అధికారాన్ని తీసి మీ చేతుల్లో పెట్టాను.

కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లు

ఇవాళ మీ భూమిని మార్చాలంటే ఎవరూ మార్చాలేరు. ధరణి తెచ్చిన విప్లవం ఇది. ధోరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఎంత సునాయాసంగా జరుగుతుంది. రైతు భూమిని ముట్టే హక్కు ఎవరికీ లేదు. నీ భూమిని మార్చాలంటే నీవే కర్త.. నువ్వే దర్తవు. నీ బొటనవేలు ముద్రతోనే మారుతుంది తప్ప.. తహసీల్దార్‌కు కాదు.. ముఖ్యమంత్రి కూడా అధికారం లేకుండా చేసిన. మీ భూమిపై అధికారాన్ని మీకే ఇచ్చాం. మళ్లీ ఇవాళ కాంగ్రెస్ నేతలు కౌలు రైతులు అని మాట్లాడుతున్నరు. కౌలు రైతులు అంటే ఇల్లు కిరాయికి ఇచ్చినట్టే పొలం కిరాయికి ఇచ్చినట్టే. బంజారాహిల్స్‌లోనూ బంగ్లాలు కూడా కౌలుకు ఇస్తరు కదా? ఇక్కడ కూడా కబ్జాదారు కాలమని చెప్పి.. బంజారాహిల్స్ బంగ్లాకు మాఫీ.. రైతులు అగ్గవకు దొరికిర్రు బిడ్డ.. రైతులను గోల్‌మాల్ చేసి.. తాకులాటలు పెట్టించి కోర్టుల చుట్టు తిప్పి నాశనం చేస్తున్నరు కాబట్టి నా ప్రాణం పోయినా సరే బీఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నంత వరకు దాన్ని మారనియ్య అని చెప్పాను' అన్నారు.

కాంగ్రెస్ మళ్లీ కౌలు రైతుల దుకాణం మొదలు పెట్టింది..

'భూములపై మీ భూముల మీద మీకే హక్కులు ఉండవాలి. కాంగ్రెస్ మళ్లీ కౌలు రైతుల దుకాణం మొదలు పెట్టింది. వేనిఫెస్టోలో కూడా ప్రకటించింది. ఇవాళ ఉన్న పీసీసీ ప్రెసిడెంట్, భట్టి విక్రమార్క ధరణిని తీసి బంగాళాఖాతం వేస్తమంటున్నరు. మళ్లీ తహసీల్దార్లు, గిర్దావర్లు, వీఆర్వోలు.. నా భూమి నీ మీద రాసి.. నా భూమి రాజేశ్వర్‌కు రాసి.. రాజేశ్వర్‌ది దయాకర్‌రావుకు రాసి తాకులాటలు పెట్టించి.. కోర్టుల చుట్టూ తిప్పితే చచ్చిపోతం. కాంగ్రెస్‌ను బంగాళాఖాతం వేయాలా? ధరణిని బంగాళాఖాతంలో వేయాలా? ఆలోచించాలి. ఓటు అవలోకగా వేయొద్దు. బాగా ఆలోచించి వేయాలి. బంగారు కత్తి అని మొడకోసకుంటమా? కరెంటు గురించి వాళ్ల మనసులో మాట చెప్పారు. మూడు గంటలు ఇస్తే సరిపోతుందన్నరు. 24గంటలు రైతులకు కరెంటు ఇచ్చే రాష్ట్రం భారతదేశంలో ఒకటే తెలంగాణ రాష్ట్రం. నిన్నగాక మొన్న కాంగ్రెస్ కర్నాటకలో గెలిచారు. అక్కడ పంటలు ఎండిపోతున్నయ్. రైతులు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారు. రైతులు, భూములు సేఫ్‌గా ఉండాలంటే.. ఖచ్చితంగా కాంగ్రెస్‌ను శిక్షించాలి, బుద్ధి చెప్పాలి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న దెబ్బ తగులుతుంది. ఉద్యమాలు చేయడం తప్ప.. ఏం చేయగలిగేది ఉండదు. మనకు కులం, మనం, జాతి లేదు. రైతు బీమా ఎలా కట్టామో.. ప్రభుత్వమే సంవత్సరానికి వేలకోట్లు కట్టి ఎవరూ చనిపోయినా వారంలో రూ.5లక్షలు ఖాతాల్లో జమయ్యేటట్లు చేస్తాం. ప్రభుత్వం వచ్చిన మూడునాలుగు నెలల్లో బీమా సెట్ అవుతుంది. సహజ మరణం సంభవించినా సాయం అందుతుంది' అన్నారు.

ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటు వేయాలి.. : సీఎం కేసీఆర్

ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు.. ఎవరో చెప్పారని ఓటు వేయొద్దు సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జనగామలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'ఎలక్షన్లు చాలా సందర్భాల్లో వస్తాయి. ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు. పరేషన్ కావొద్దు. ఎవరో చెప్పారని ఓటు వేయవద్దు. మా బావమరిది చెప్పిండు. మా మ్యాన మామ చెప్పిండు.. మా అన్నగాడు చెప్పిండని ఓటు వేయొద్దు. ఓటు అనేది మన తలరాతను మారుస్తుంది. మన రాష్ట్ర దశ, దిశను మారుస్తుంది. చాలా ముఖ్యమైన ఆయుధం. ప్రజాస్వామ్యంలో మన చేతిలో ఉండే బలమైన ఆయుధమే ఓటు. దాన్ని ఎటు వినియోగిస్తమో మన ఖర్మ అటే పోతది. ఎవరో చెప్పారని నమ్మితే చాలా ప్రమాదం ఉంటది. కొందరు ఆపద మొక్కులు మొక్కే వారుంటారు. ఐదేళ్లు ఎక్కడ కనిపించరు.. ఎన్నికలు మొపుగాంగనే వస్తరు.. ఇష్టం వచ్చినట్లు మాట్లడుతరు. నోటికి వచ్చినట్లు మాట్లడుతరు. మంచి, చెడు గుర్తించి.. మంచి వైపు వెళితే బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చే ఆస్కారం ఉంటుంది' అన్నారు.

సంతోషకరమైన వార్త చెప్పేది ఏంటంటే..

'సంతోషకరమైన వార్త నేను చెప్పేది ఏంటంటే.. మీకు దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తున్నాయ్. కాళేశ్వరానికి లింకైన మల్లన్న సాగర్ మీ నెత్తిమీద కుండలాగనే 50 టీఎంసీల ప్రాజెక్టు ఉంటది. టప్పాస్‌పల్లి రిజర్వాయర్‌కు దాన్ని లింక్ చేస్తున్నాం. ఏ పరిస్థితుల్లో కరువు వొచ్చినా జనగామకు కరువు అన్నది రాదు. కొన్ని కొన్ని రిపేర్లు, పంట కాలువలు కావాలని కోరారు. కాలువలన్నీ పూర్తి చేయిస్తాం. ఇప్పటికే ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఇంకా రెండు, మూడు లిఫ్టులు పెడితే జనగామలో అందరికీ నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అవన్నీ తెచ్చి మీకు అప్పగిస్తా. దేవాదుల తెలంగాణ గులాబీ జెండా ఎగురగానే చంద్రబాబు శంకుస్థాపన చేశారు. మాయమాటలు చెప్పి మోసపోయే ప్రయత్నం చేశారు. కొంత మధ్యలో కాంగ్రెస్ చేసినా అసంపూర్తిగా ఉండే. నదిలో నీళ్లు పోతయి కాని.. దేవాదుల పంపులకు నీళ్లు అందయ్. దాన్ని గుర్తించి అక్కడ సమ్మక్క బ్యారేజీ కట్టుకున్నాం. ఆ బ్యారేజీలో 365 నీళ్లు నిలబడి ఉంటయ్. ఇది వరంగల్ జిల్లాకే అంకితం చేశాం. మే నెలలోనూ నీళ్లు అందుబాటులో ఉంటాయి. మంచి బంగారు, వజ్రపు తునకలాంటి వరంగల్‌ను చూడబోతున్నాం' చెప్పారు.

నిజాయితీ ఉంది కాబట్టే విజయవంతం అయ్యాం..

'రాష్ట్రం వచ్చిన తర్వాత ఎలాంటి పరిస్థితులు ఉండేవో మీకు తెలుసు. కరెంటు లేదు. మంచినీళ్లు, సాగునీరు లేదు. యువకులు వలసవెళ్లి బతుకుతుండే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వది. అంచనాలు ఎవరికీ లేవు. చీకట్లోకి బాణం కొట్టినటువంటి పరిస్థితి. చాలా మంది ఆర్థిక నిపుణులు, జీఆర్‌రెడ్డిలాంటి వారిని పిలిపించి మేధోమథనం చేసి దారి పట్టుకున్నాం. భగవంతుడి దయ వల్ల నిజాయితీ ఉంది కాబట్టి విజయవంతం అయ్యాం. తొమ్మిదేళ్ల కింద మన పరిస్థితి ఎట్ల ఉండే. ఆ నాడు మనం ఏడ్చినా ఎవరూ పట్టించుకోలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోతే లంచాలు పెట్టే పరిస్థితి. మూడు నాలుగు రోజులకు వచ్చే వరకు పొలాలు ఉండుతుండే. ఇప్పుడు 24 గంటల కరెంటు ఉంటుంది. నాణ్యమైన కరెంటు వస్తుంది.

ఎక్కడా ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలుతలేవు. ఎన్ని మోటర్లు ఉన్నయ్.. ఐదు హెచ్‌పీ పెట్టినవా అని అడిగే కొడుకే లేడు. ఎందుకంటే తెలంగాణలో వ్యవసాయ స్థిరీకరణ జరగాలే. గ్రామాలు రైతుల పంటలు పండితే.. తింటే దంగుతయా? అని పెద్దలు అన్నరు. ఇప్పుడు పంటలు ఎంట్ల పండుతున్నయో చూస్తున్నరు. రెండు నెలలు కొనుగోలు చేసినా దంగుతలేవు. హెలికాప్టర్‌లో పోతుంటే గ్రామంలో, రోడ్ల పై ఎండబోసిన లక్షల టన్నుల ధాన్యం కండ్లారా కనిపిస్తుంది. దాన్ని చూస్తే మనసు పులకిస్తుంది. తెలంగాణలో అమ్మవారి దయ లక్ష్మీదేవి తాండవం ఆడినట్లు పల్లెలన్నీ కళకళలాడుతున్నయ్. జరంతా మొఖం తెలివికి వచ్చినం. రైతులు ఇప్పుడిప్పుడే అప్పులు మాఫీ చేసుకొని.. వడ్లన్నీ ప్రభుత్వం కొనడంతో మొఖం తెలివి అయినం. ఒకమాదిరి అయినం' అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీ మైండ్ బ్లాంక్

-బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ స్పెవ్స్);: బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో గుబులు మొదలైందని, ఆ పార్టీల మైండ్ బ్లాంక్ అయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అందుకే ఆ రెండు పార్టీల నేతల అర్థంపర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలు టిష్యూ పేపర్లని, అబద్ధాలు చెప్పడంలో బీజేపీ ఆరితేరిందని విమర్శించారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేలా తమ పార్టీ మెనిఫెస్టో ఉందని, అన్ని వర్గాలకు మరింత అభ్యున్నతి కలిగేలా ఉందని తెలిపారు.ఇటువంటి మెనిఫోస్టో కలలో కూడా ఊహించలేదని, కేసీఆర్ ఇన్ని రకాల హామీలను ప్రకటిస్తారని కాంగ్రెస్ నేతలు భావించలేదని చెప్పారు. బీఆర్ఎస్ మెనిఫెస్టోను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చిత్తు కాగితంతో పోల్చడం పట్ల కవిత మండిపడ్డారు. చిత్తుకాగితం కాంగ్రెస్ పార్టీదా తమ పార్టీదా అని ఎన్నికల్లో ప్రజలు తేల్చుతారని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న పార్టీ అన్ని లెక్కలు తీసుకొని సహేతుకంగా ప్రకటించిన మెనిఫెస్టోను చిత్తుకాగితమంటే.. ఎటువంటి బాధ్యత, తాడూ బొంగరం లేని కాంగ్రెస్ చెప్పే మాటలు ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. కర్ణాటకలో హామీలు అమలు చేయలేమని అక్కడి మంత్రులే ప్రకటిస్తున్న ఉదంతాలను చూస్తున్నామని, కాంగ్రెస్ గ్యారెంటీలు టిష్యూ పేపర్లని విమర్శించిరు. "అంశాలవారీగా మాట్లాడకుండా అమరవీరుల స్థూపం వద్దకు రండి.. ప్రమాణం చేయండని సవాలు చేయడం రేవంత్ రెడ్డి స్థాయికి తగదు. అనేక మంది అమరులయ్యారంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీయే. నిజంగా దమ్మూ ధైర్యం ఉంటే రాహుల్ గాంధీని అమరజ్యోతి వద్ద అమరవీరులకు నివాళులర్పించమని చెప్పండి. అప్పుడన్నా కాంగ్రెస్ పార్టీ చేసిన పాపాలు ఏమన్న తొలగిపోతాయో చూద్దాం'' అని సవాలు విసిరారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు తెలంగాణ స్థితిగతులపై ఎటువంటి అవగాహన లేదని విమర్శించారు. ఏమి తెలియని స్థానిక నేతలు రాసిచ్చే స్క్రిప్ట్ ను చదవడం కాంగ్రెస్ జాతీయ నాయకులు మానుకోవాలని సూచించారు. అబద్ధాలు చెప్పడంలో బీజేపీ ఆరితేరిందని, రూ. 15 లక్షలు ఒక్కో ఖాతాలో వేస్తామని చెప్పి విస్మరించారని, ఏటా 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి బీజేపీ మోసం చేసిందని విమర్శిం చారు. తెలంగాణలో 2 లక్షల 21 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రైవేటు రంగంలో 30 లక్షలకుపైగా ఉద్యోగాలు సృష్టించి యువతకు భరోసా కల్పించామని వివరించారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి హామీలు ఏమయ్యాయో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో బీజేపీ 105 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని, ఈ ఎన్నికల్లో మొత్తం 119 సీట్లలో డిపాజిట్ కోల్పోతుందని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల కోసం సీఎం కేసీఆర్ మంచి మెనిఫె స్టోను విడుదల చేశారని తెలిపారు. ప్రగతి పథంలో దూసుకెళ్తున్న తెలంగా ణను మరింత ముందుకు తీసుకెళ్లేలా మెనిఫోస్టో ఉందని అన్నారు. సంపదను సృష్టిస్తూ ఆ సృష్టించిన సంపదను పేద ప్రజలకు పంచుతూ దేశంలోనే తెలంగాణను ప్రత్యేక మోడల్ ను సృష్టించామని స్పష్టం చేశారు. మనం సృష్టించిన మోడల్ గురించి దేశ ప్రజలు చర్చించు కుంటున్నారని చెప్పారు. 2014లో రూ. లక్షా 12 వేలుగా ఉన్న తలసరి ఆదా యం ఈనాడు రూ. 3 లక్షల 15 వేలకు చేరిందంటేనే తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో తెలుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అందరినీ సమానంగా చూసే వ్యక్తి కాబట్టి పారిశ్రామికవేత్తలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో పాడి పరిశ్రమ దారులకూ అంతే ప్రాధాన్యత ఇస్తారని వివరించారు. భూమి లేని పేదలు, పేద మహిళలను అభివృద్ధి చేసేలా మెనిఫోస్టో ఉందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేలా మెనిఫెస్టో ఉందని తెలిపారు. తమ పార్టీ మెనిఫెస్టోను ప్రజలు ఆమోదిస్తారన్న విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

సంపదను పెంచి, ప్రజలకు పంచాలన్నదే కేసీఆర్ నినాదం : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యపేట, అక్టోబర్ 16: సంపదను పెంచి, ప్రజలకు పంచాలన్నదే కేసీఆర్ నినాదం అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేటలోని వెంకటేశ్వర టౌన్ షిప్‌లో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014కు ముందు ఉన్న పరిస్థితులను ఈ రోజు వరకు సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశంలోనే సూర్యాపేట అగ్రస్థానంలో ఉందన్నారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కాలేజ్, మహా ప్రస్థానం, ట్యాంక్‌బండ్ వాటి నిర్మాణాలు సూర్యాపేటకే తలమానికంగా మారాయన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేయడమే తన లక్ష్యం అన్న మంత్రి, దీని ద్వారా పదివేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవల వచ్చిన ఐటీ పరిశ్రమను కూడా రాబోయే రోజుల్లో 5000 మందికి విస్తరిస్తానని తెలిపారు.ప్రజలపై దౌర్జన్యాలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్న మంత్రి, గత పాలకుల హాయంలో జరిగిన దౌర్జన్యాలు ప్రజల మనసుల నుంచి ఇంకా చెరిగి పోలేదన్నారు. ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి ప్రజలంతా సూర్యాపేట అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 16: యాభై సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేండ్లలో చేశామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమారం మంత్రి తలసాని అధ్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, కాంగ్రెస్, బీజేపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా విజయం బీఆర్‌దే అన్నారు.

మనకు ఎవరు పోటీ కాదు, మనకు మనమే పోటీ అన్నారు. ఈ నెల 9న నామిషేన్ వేసి19 నుంచి నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారభిస్తానని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. విభేదాలకు తావులేకుండా కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలు, బస్తీల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హైదరాబాద్ నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ తనిఖీలు.. 2. 9కోట్ల నగదు సీజ్

హైదరాబాద్, అక్టోబర్ 16:ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ. 2 కోట్ల 90 లక్షల నగదును సీజ్ చేశారు. కవాడిగూడ ప్రాగాటూల్స్ చౌరస్తా ఎన్టీపీసీ బిల్డింగ్ వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా కారు, ద్విచక్ర వాహన దారుల నుంచి పెద్ద మొత్తంలో నగదు లభించింది.

కారులో తరలిస్తున్న రూ. 2 కోట్ల 9 లక్షల డబ్బును గుర్తించారు. కారులో, ద్విచక్ర వాహనంలో కలిసి వెళ్తున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్ విష్ణు బాయి పటేల్, సచిన్, జితేందర్ పటేల్, శివరాజ్ నవీన్‌బాయి మోడీ, రాకేశ్ పటేల్, ఠాకోర్ నాగ్జీ చతుర్జీ ఏ నాగ్జీలను ఆ డబ్బుకు సంబంధించిన వివరాలను అడుగగా అందుకు తగిన పత్రాలను చూపించలేదు.

దీంతో పోలీసులు రూ. 2 కోట్ల 90 లక్షల నగదును సీజ్ చేయడంతో పాటు ఆరుగురిని అరెస్ట్ చేసి, కారును, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల తనిఖీలో టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ (ఓఎస్ డి) పి.రాధా

లోక ఆకలిని తరిమే మార్గమే లేదా ..?

(17 అక్టోబర్ "అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం" సందర్భంగా)

పేదరికం ఓ బహుమ్యాధి లక్షణంగా ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్నది. పేదరికం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక బహుముఖీన సమస్యలతో కూడిన విషవలయం. పేదరికంతో నిరక్షరాస్యత, మానవ హక్కుల ఉల్లంఘన, హింస, దోపిడీల, దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు, జీవన ప్రమాణాలు, అసురక్షిత గృహవసతులు, పోషకాహార లోపం, ఆరోగ్య అభద్రత, ఆకలిచావులు వంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. 1987లో జోసఫ్ వ్రెసిన్స్కి చొరవతో ఫ్రాన్స్, పారిస్ నగరంలో పేదరికం, ఆకలి చావులు, హింస, ప్రాణభయం బారినపడిన ప్రపంచ పౌరుల సమస్యలను చర్చించేందుకు ఒక లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయడం, 1992లో ఈ తీవ్ర సమస్యలకు స్పందించిన ఐక్యరాజ్యసమితి 17 అక్టోబర్ రోజున ప్రతి ఏటా "అంతర్జాతీయ పేదరిక నిర్మూలణ దినం" పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. పేదల దుస్థితిని సహానుభూతితో ఆకలింపు చేసుకొని, పేదరిక నిర్మూలనకు సదాలోచనలు, క్షేత్రస్థాయి ఆచరణలు చేయడానికి ఈ రోజును పాటించాలని సూచిస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడం, పేదల బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కనీస భాద్యత అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా 1990 విశ్వజనాభాలో 36 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, 2018 గణాంకాల ప్రకారం 8 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. దక్షిణ ఆసియా, సబ్-సహారా ఆఫ్రికావాసులు అధిక శాతం పేదరికం అనుభవిస్తున్నారని అంచనా. విశ్వవ్యాప్తంగా 55 శాతం జనాభాకు కనీసం ఒక సామాజిక రక్షణతో కూడిన ఆర్థిక చేయూతకు దూరంగా ఉన్నారని తేలింది.

ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యం?..:

2015లో ఐరాస రూపొందించిన 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030' ప్రకారం 2030 నాటికి పేదరికం, ఆకలి లేని ప్రపంచం అవతరించే దిశలో కార్యక్రమాలు రూపొందించాలని మార్గనిర్దేశనం చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, వారి గోడును సానుభూతితో ఆలకించడం, పేదరిక నిర్మూలనకు సరైన కార్యాచరణ చేపట్టడం ప్రస్తుత కర్తవ్యంగా ప్రపంచ దేశాలు భావించాలి. పేద పిల్లలకు (బాలురు, బాలికలు) విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికాదాయం పెరగడం, పేదరికం/నిరుద్యోగం తగ్గడం జరుగుతాయి. బాలలకు ఆర్థిక, పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను కల్పించడానికి కృషి చేయాలి. ఆహార పదార్థాల ప్రజాపంపిణి, వైద్య సదుపాయాల కల్పన, సురక్షిత నీరు, పరిసరాల పరిశుభ్రత, గర్భవతులకు పోషకాహారం అందించడం, ఉపాధి కల్పన లాంటి ప్రభుత్వ చర్యలు పేదరికాన్ని తగ్గించవచ్చు.

లఃభారతంలో పేదరికం?..:

అధిక జనాభాగల భారత్‌లో 6.5 శాతం (73 మిలియన్లు) ప్రజలు దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని, గత దశాబ్దకాలంలో 271 మిలియన్లను పేదరిక ఊబీలోంచి బయటకు తీసుకురావడం జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. కోవిడ్-19 కారణంగా దేశవ్యాప్తంగా 4.51 లక్షల మరణాలు, 3.4 కోట్ల కేసులు నమోదు అయ్యాయి. ఇండియాలోని ఒక శాతంగా ఉన్న ధనవంతులే 73 శాతం సంపదను అనుభవిస్తుండగా, 670 మిలియన్ల పేదల ఆదాయం ఒక శాతం మాత్రమే పెరిగిందని అంచనా వేశారు. మన దేశంలో అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదల, మౌళిక వసతుల లేమి, ఆర్థికవృద్ధి రేటు తగ్గడం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తక్కువగా ఉండడం, వైద్య ఆరోగ్య వసతుల కొరత, సామాజిక కారణాలు, శ్రమదోపిడి, వాతావరణ కారకాలు లాంటి సమస్యలతో పేదరికం ప్రబలటం జరుగుతున్నది. భారత ప్రభుత్వం ఐఆర్‌డిపి, జవహర్ రోజ్‌గార్ యోజన, గ్రామీణ గృహవసతి, కరువు పనుల కల్పన, వృద్ధాప్య పెన్షన్, అన్నపూర్ణ పథకం, గ్రామీణ ఉపాధి కల్పన, నేషనల్ అర్బన్ లైవ్‌లీహుడ్ మిషన్, ప్రధానమంత్రి కౌషల్ వికాస్ యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన లాంటి పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వాలు ప్రజాపంపిణి ద్వారా ఆహారధాన్యాలను అందిస్తూ, పలు పథకాలతో పేదలకు చేయూతను ఇస్తున్నారు. భారతదేశంలో పేదరికం ఫలితంగా శిశుమరణాలు(సాలీనా 1.4 మిలియన్లు), పోషకాహారలోపం(61 మిలియన్లు), బాలకార్మిక దురాచారం(12.5 మిలియన్లు), బాలల అవిద్య (25 శాతం), బాల్యవివాహాలు(44.5 శాతం), హెచ్ఐవి-ఏయిడ్స్ (2.7 మిలియన్లు) లాంటి దుష్పరిణామాలు కలుగుతున్నాయి. ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారు.

గత దశాబ్ద కాలంలో కరోనా కాటు వల్ల మాత్రమే ప్రపంచవ్యాప్తంగా పేదరికం గణనీయంగా పెరిగినట్లు గమనించటం జరిగింది. విశ్వవ్యాప్తంగా కరోనా కారణంగా ప్రజల ఆదాయానికి కనీసం 20 శాతం కోత పడిందని, దీని వల్ల పేదలు అదనంగా 143-163 మిలియన్లు పెరిగే ప్రమాదంతో పాటుగా మిలియన్ల ప్రజలకు తీవ్ర ఆకలి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తున్నది. కరోనా విజృంభనతో ఆహారపదార్థాల సరఫరాలో ఆటంకం ఏర్పడటం, ఆహార కొరత ఎదురుకావడం, నిరుద్యోగం పెరగడం, కొనుగోలు సామర్థ్యం తగ్గడం విధిగా జరుగుతున్నది. వాతావరణ ప్రతికూల మార్పులు, విపత్తులు, కరువులు లాంటి ఏ ఉపద్రవం ఎగిసినా పేదలే ముందు ప్రభావితం అవడం సహజంగా జరుగుతున్నది. పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం తమ చేయూతను అందిస్తూ, మానవ హక్కులకు పట్టం కట్టి, ఆకలి చావులు లేని సంతోష తోరణాలు నిండిన భారతాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

గడప గడపకు బీజేపీ

మహబూబాబాద్, అక్టోబర్ 16:(నేటినిజం ప్రతినిధి): ఇంటింటికి గడప గడపకు బీజేపీ 5వ రోజు పెద్దవంగర మండలంలోని అవుతాపురం, ఉప్పరగూడెం ,పెద్దవంగర, పోచంపల్లి, గంట్లకుంట గ్రామాలలో ఇంటింటికి గడప గడపకు బీజేపీ 5వ రోజు కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాలకుర్తి లో బీజేపీ జెండా ఎగరడం కాయం అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినా బిఆర్ఎస్ కు అమ్ముడు పోవడం ఖాయం అని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని ప్రలోభాలు పెట్టిన మందు, డబ్బులు ఇచ్చిన తీసుకొని బీజేపీ ఓటు వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, ఉడుత శ్యామ్, కోట కుమార్, పసికర యాకయ్య, కట్టొజ్ భాస్కర్, జాటోత్ శెంకర్ ,జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమం రద్దు

సంగారెడ్డి, అక్టోబర్ 16 (నేటినిజం ప్రతినిధి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావలి అమలులో ఉండడం, అధికారులు నోడల్ అధికారులుగా, వివిధ రకాల ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండడం వలన నిర్ణయం తీసుకోవడం జరిగినదని ఆయన తెలిపారు. సాధారణ ఎన్నికలు 2023 - ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని అన్నారు. అత్యవసర పిర్యాదులు ఉంటే పరిష్కారం సెల్ లో ఇవ్వాలన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫి, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం - ఎస్పీ సి హెచ్. రూపేష్

సంగారెడ్డి, అక్టోబర్ 16 (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలకు విద్యార్థులతో పాటు యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగా పాల్గొనాలని జిల్లా ఎస్పీ సి. హెచ్ రూపేష్ ఐ.పి.ఎస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుండి 31 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3-నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేది లోపు సంగారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ పెన్ డ్రైవ్ ను, 10లీ8 సైజ్ ఫోటోలను పోలీసు పి.ఆర్.ఓ కు అందజేయాలి. ఈ పోటీలకు చివర తేది ఈ నెల 22వ తారీఖుగా నిర్ణయించారు. ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ (3-నిమిషాల నిడివి గల) పోటీలకు సంబంధించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం అనగా 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలను తమ పూర్తి వివరాలతో పెన్ డ్రైవ్ లో కానీ సి. డి రూపంలో కానీ ఈ నెల 22వ తారీఖు లోపు ఇవ్వాల్సి వుంటుందని, ఇతర వివరాల కోసం 8712539040 ను సంప్రదించాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ఐటీ హబ్‌గా విశాఖ.. సీఎం జగన్

అమరావతి, అక్టోబర్ 16: విశాఖ ఐటీ హబ్‌గా మారబోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పరవాడ సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. అలాగే బీచ్ క్లీనింగ్ సమకూర్చిన యంత్రాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సోమవారం తన విశాఖ పర్యటన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

విశాఖపట్నంలోని రుషికొండలో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ? త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివర అంటే డిసెంబరు నెలలోపు ఈ మార్పు ఉంటుందని ప్రకటించారు. అంతేకాకుండా హైదరాబాద్, బెంగళూరు మాదిరిగా వైజాగ్‌లో అపారమైన అవకాశాలున్నాయన్నారు. వైజాగ్ కూడా ఐటీ హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విద్యాసంస్థల కేంద్రంగా మారిందన్నారు. ఏటా 15వేల మంది ఇంజనీర్లు తయారవుతున్నారన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద నగరం, అంతర్జాతీయ విమానాశ్రయం, పొడవైన తీర ప్రాంతం విశాఖ సొంతమన్నారు. ఇలాంటి సౌకర్యాలన్నీ ఉన్నందునే ప్రముఖ సంస్థలు అనేకంగా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు.

విశాఖకు మకాం మార్చడంపై సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇవాళ కీలక ప్రకటన చేశారు. డిసెంబర్ నాటికి విశాఖకు రాబోతున్నట్లు వెల్లడించారు. పరిపాలనా విభాగమంతా ఇక్కడికే వస్తుందని, ఇక్కడి నుంచి పాలన కొనసాగిస్తానని తెలిపారు. విశాఖలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇవాళ పర్యటించారు. ఐటీ హిల్స్ వద్ద ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే జీవీఎంసీ బీచ్ క్లీనింగ్ వాహనాలను ప్రారంభించి మాట్లాడారు. విశాఖ నగరానికి ఉజ్జ్వల భవిష్యత్ ఉందన్నారు. వైజాగ్ కలల నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింత వేగంగా వృద్ధి చెందుతుందన్నారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు.

డిసెంబర్ నుంచి విశాఖలోనే ఉంటాను: జగన్

అమరావతి, అక్టోబర్ 16: డిసెంబర్ నుంచి విశాఖలోనే ఉంటానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం జిల్లాలోని ఐటీ హిల్స్ వద్ద ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాబుతూ.. నగరానికి ఉజ్జ్వల భవిష్యత్ ఉందని సీఎం జగన్ అన్నారు. వైజాగ్ కలల నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింత వేగంగా వృద్ధి చెందుతుందన్నారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. డిసెంబర్ నాటికి తాను కూడా విశాఖకు రాబోతునాననన్నారు. అప్పట్నుంచి అక్కడే ఉంటానన్నారు. పరిపాలనా విభాగం అంతా ఇక్కడికే వస్తుందన్నారు. ఇక్కడి నుంచే పాలన సాగుతుందన్నారు.

హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తరహాలో విశాఖ ఐటీ హబ్ గా మారబోతోందన్నారు. 8 వర్సిటీలు, 4 మెడికల్ కాలేజీలు, 14 ఇంజినీరింగ్, 12 డిగ్రీ కాలేజీలు ఉన్నాయన్నారు. ఏటా 15 వేల ఇంజినీర్లను వైజాగ్ అందిస్తోందని సీఎం జగన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, పొడవైన తీర ప్రాంతం విశాఖ సొంతమన్నారు. ఇలాంటి సౌకర్యాలన్నీ ఉన్నందునే ప్రముఖ సంస్థలు అనేకంగా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. కంపెనీలు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.. వారికి కావాల్సిన సదుపాయాలన్నీ కల్పిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు కూడా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

బ్రహ్మచారిని అలంకరణలో పద్మాక్షి అమ్మవారు

హన్మకొండ, అక్టోబర్ 16: (నేటినిజం ప్రతినిధి): శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయములో శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా సోమవారం 2వ రోజు బ్రహ్మచారిణి అలంకరణలో అత్యంత వైభవంగా అలంకరించి భక్తులకు దర్శనాన్ని అందించారు. ముందుగా మూల మూర్తికి నవకలశాభిషేకం, గణపతి హోమం ఆవాహిత మండపహోమాలు దీక్షా హోమాలు చండీహోమం, నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమము పద్మాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు నాగిళ్ళ శంకర్ శర్మ ఆచార్యత్వంలో పర్చాసాయికృష్ణ , కీర్తి శర్మ, షణ్ముఖ పద్మనాభ అవధాని బృందంచే యాగాలు నిర్వహించారు.

ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలేసి.. తరగతుల నిర్వహణ

అమరావతి, అక్టోబర్ 16:ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈనెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు దసరా సెలవులు మంజూరు చేసింది. ఈ దసరా సెలవుల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు ఎటువంటి తరగతులు నిర్వహించ కూడదని, అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు. అయితే ఏలూరు ప్రాంతంలో ఒకటో పట్టణంలో ఉన్న శ్రీ భారతి విద్యాసం స్థలు యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి సిలబస్ అవ్వలేదంటూ పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించడం జరుగుతుంది.

దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా.. తాము ఎటువంటి ప్రైవేట్ క్లాసులకు అనుమతి ఇవ్వలేదని అలా నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన శ్రీ భారతి విద్యాసంస్థ పై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

ఆహ్వానము

జి.వి.ఆర్ కల్చరల్ ఫౌండేషన్

ప్రపంచరికార్డులు నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ

శ్రీ పాత్రూరి సుబ్బారావు రచించిన పన్నెండవ పుస్తకం 'రాళ్ళు చిగురిస్తాయి' కవిత్వం ఆవిష్కరణ-
శ్రీ గండూరి శివరామమూర్తికి అంకితం

ముఖ్యఅతిథి : డా॥కె.వి.రమణాచారి ఐ.ఎ.ఎస్.(ర)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ బైసదేవదాసు
సంపాదకులు నేటినిజం దినపత్రిక
విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్.జనార్దనమూర్తి
అధ్యక్షులు శ్రీ త్యాగరాయ గానసభ
ఆత్మీయ అతిథి : డా॥వై.రామకృష్ణారావు
సాహితీవేత్త
శుభాకాంక్షలు : శ్రీమతి కొసరాజు సామ్రాజ్యం
సామాజిక సేవకురాలు
కవిసమ్మేళనం& సభానిర్వహణ : శ్రీ పెద్దూరి వెంకటదాసు
సాహితీకిరణం సలహాదారులు

'దసరా సరదాలు' అనే అంశంపై కవి సమ్మేళనం

పాల్గొనే కవులు, కవయిత్రులు
శ్రీ మౌనశ్రీ మల్లిక్, శ్రీ ఎస్వీ రఘువీర్ ప్రతాప్, శ్రీతంగిరాల చక్రపాణి, శ్రీ గజవెల్లి, డా॥ బెల్లి విద్యాధరరావు, శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్, శ్రీ బందారుపల్లి రామచంద్రరావు, శ్రీ యం.బాలగంగాధరయ్య, శ్రీ మందూరి ప్రభాకరరావు, శ్రీ రఘుశ్రీ, శ్రీ పసాస్త్రీజు అంజన్‌కుమార్, డా॥పి.లలితవాణి, శ్రీమతి బి. కళాగోపాల్,శ్రీమతి అతిళ్ళ వెంకటసుబ్బలక్ష్మి, డా॥చీదెళ్ళసీతాలక్ష్మి, శ్రీమతి యం.అరుణకుమారి, శ్రీమతి టి.వి.శిరీష,శ్రీమతి నందిమళ్ళ మాధవి,శ్రీనివాస్, శ్రీమతి యం.అలివేణి,శ్రీమతి జ్యోతీరాజ్ ఛాత్రెడ్డి, శ్రీమతి కందేపి రాజ్యలక్ష్మి, శ్రీమతి పగడాల రెడ్డమ్మ

తేదీ:20.10.2023, శుక్రవారం సా॥5.00గం॥లకి,
వేదిక:కళా సుబ్బారావు కళావేదిక(శ్రీ త్యాగరాయ గానసభ)
దిల్కుషనగర్, హైదరాబాద్

జి.వి.ఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు యండి మహిబూబ్‌పాషా ప్రధాన కార్యదర్శి

శ్రీ త్యాగరాయ గానసభ శ్రీమతి కళాధర కిడ్నీలు ప్రధాన కార్యదర్శి

వ్యవసాయ రుణ లభ్యతలో భారీ వృద్ధి.. ఏపీలో స్వల్పకాలిక రుణాల్లోనూ ప్రగతి

అమరావతి, అక్టోబర్ 16:వ్యవసాయ రుణ లభ్యతలో ఏపీ భారీ వృద్ధి నమోదు చేస్తోంది. 2011-12 నుంచి 2020-21 దాకా వివిధ రాష్ట్రాల వ్యవసాయ రుణ లభ్యతపై జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) అధ్యయన నివేదికను వెల్లడించింది. వ్యవసాయ రుణ లభ్యతలో గడిచిన పదేళ్లుగా దేశంలో ప్రథమస్థానంలో ఉన్న పంజాబ్‌ను 2019-20లో ఏపీ అధిగమించిందని పదేళ్ళ అధ్యయన నివేదికలో నాబార్డు తెలిపింది.

2019-20లో ఏపీలో రైతులకు హెక్టారుకు సగటున రూ 1.29 లక్షల రుణం అందగా, రూ.1 లక్షతో పంజాబ్ రెండో స్థానంలో నిలిచింది. ఉత్పాదకత, మార్కెట్, రుణాల చెల్లింపు తదితర ప్రామాణికాల ఆధారంగా వ్యవసాయ రుణ లభ్యత పెరుగుతుంది. బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణ లభ్యత పెరిగేకొద్దీ సాగు పెట్టుబడి కోసం రైతులు ప్రయివేట్ వ్యాపారులను ఆశ్రయించే పరిస్థితులు తగ్గుముఖం పడతాయని నాబార్డు నివేదికలో తెలిపింది.

ఏపీ, పంజాబ్ ను మినహాయిస్తే మిగతా రాష్ట్రాలన్నింటిలో వ్యవసాయ రుణ లభ్యత హెక్టారుకు రూ 1 లక్షలోపు మాత్రమే ఉంది. వ్యవసాయ రుణాల్లో దీర్ఘకాలిక టర్మ్ రుణాల పంపిణీ 2017-18లో కేవలం 9.9 శాతం ఉండగా 2020-21లో 43.17 శాతానికి పెరిగింది. వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న నూతన సాంకేతిక విధానాలు, ఇతర యాంత్రీకరణ పద్ధతులు, పంపు సెట్ల వినియోగం, సూక్ష్మ సేద్యం తదితర అనేక ఆచరణాత్మక మార్పుల వల్ల దిగుబడులు పెరిగాయనీ, ఫలితంగా వ్యవసాయ రుణ లభ్యత పెంపునకు దోహపడిందని నాబార్డు వెల్లడించింది. ఈ మేరకు పదేళ్ళ వ్యవసాయ రుణ లభ్యత ప్రగతిని నివేదికలో నాబార్డు పొందుపర్చింది.

వ్యవసాయరంగంలో 2011-22లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు రూ 5,11,029 కోట్లుగా ఉంటే వార్షిక వృద్ధి శాతం 9.1గా ఉంది. 2012-13లో రుణాలు 6,07,376 కోట్లు కాగా వృద్ధి 18.9 శాతంగా ఉంది. 2013-14లో రుణాలు రూ.7,30,123 కోట్లు.. వృద్ధి 20.2 శాతం, 2014-15లో రుణాలు 8,45,328 కోట్లు.. వృద్ధి 15.8 శాతం, 2015-16లో రుణాలు 9,15,510 కోట్లు.. వృద్ధి 8.3 శాతం, 2016-17లో రుణాలు 10,65,756 శాతం.. వృద్ధి 16.4 శాతం, 2017-18లో రుణాలు 11,62,616 కోట్లు, వృద్ధి 9.6 శాతం, 2018-19లో రుణాలు 12,56,829 కోట్లు, వృద్ధి 9.1 శాతం, 2019-20లో రుణాలు 13,92,730 కోట్లు, వృద్ధి 10.8 శాతం, 2020-21లో రుణాలు 15,58,831 కోట్లు.. వృద్ధి 11.9 శాతంగా ఉంది. 2011-12లో రూ 3.96 లక్షల కోట్లుగా ఉన్న స్వల్పకాలిక రుణాలు 2020-21 నాటికి రూ 8.85 లక్షల కోట్లకు చేరువయ్యాయి. 2011-12లో రూ 1.14 లక్షల కోట్లుగా ఉన్న దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు 2020-21 నాటికి రూ 6.73 లక్షల కోట్లకు పెరిగినట్టు నాబార్డు వెల్లడించింది. రైతులు బ్యాంకుల నుంచి రుణం పొందేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులు సులభతర, పారదర్శక మార్గానికి దోహదం చేస్తున్నాయని నాబార్డు వెల్లడించింది.

ప్రభుత్వ ఆస్పత్రి పై నుంచి దూకి వృద్ధురాలు ఆత్మహత్య..

నిజామాబాద్, అక్టోబర్ 16:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పై నుంచి వృద్ధురాలు దూకి ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది. ఎల్లారెడ్డి మండలం జనగాయిపల్లి గ్రామానికి చెందిన రత్నమ్మ (65) అనే వృద్ధురాలు అనారోగ్యానికి గురికావడంతో గత నాలుగు రోజుల క్రితం చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రెండవ అంతస్తులో అడ్మిట్ అయ్యింది. ఇవాళ ఉదయం రత్నమ్మ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడడంతో మృతి చెందింది. ఈ మేరకు1వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

మెడికల్ సర్జికల్స్ ప్రమాణాలపై వినియోగదారుల చైతన్య సదస్సులు

హైదరాబాద్ అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వినియోగదారులు నిరంతరం వాడకం చేసే వస్తువులు, సేవలపై ప్రమాణాలతో పాటు ప్రాణాధారమైన మెడికల్ సర్జికల్స్ ప్రమాణాలపై వినియోగదారులను చైతన్య పరచడం, "రాష్ట్రజీతీవట లతిబతినీని టనీతీ జీ ఎవబిబివతీ లినీతీశ్రీట" బిష్ట్రవఎవ తో రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల ప్రతినిధులు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అధికారులతో నేడు ఉత్సవాలు ప్రారంభ మైనాయి. దేశంలో అమ్మకం జరుగుతున్న 22,176 వస్తువులకు ప్రమాణాలు నిర్దేశించినట్లు మరియు 606 ప్రమాణాలు తప్పనిసరి చేసినట్లు బి.ఐ.యస్. అధికారులు కె.వి.రావు, టి.రాకేష్, సైంటిస్ట్ విధిష లు తెలిపారు. నేటి కార్యక్రమం లో దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా పల్లెపాడు దామోదర్, సి.సి.ఐ. జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, మహిళా జాతీయ కార్యదర్శి ఎ. శివపార్వతి, క్యాట్కో అధ్యక్షుడు శంకర్ లాల్ చౌరాసియా, తెలంగాణా వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు, కాసు విశ్వేధర్ రాజులు, సి.సి.ఐ. సభ్యులు యం. భీం రెడ్డి, శ్రీమతి శిల్పా రెడ్డి, డా. హరిప్రియలు పాల్గొని వినియోగదారుల సంక్షేమం దృష్ట్యా పలు సూచనలు చేశారు. ఈ నాణ్యతా ప్రమాణాలు ఉత్సవాలు అక్టోబర్ 28 వరకు కొనసాగుతాయి.

తెలంగాణలో అభివృద్ధి శూన్యం- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్, అక్టోబర్ 16:తెలంగాణ ప్రజలు రెండుసార్లు అధికారం ఇచ్చినా.. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆరోపించారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం రెండు పర్యాయాలు కేసీఆర్ కు ప్రజలు అవకాశం ఇచ్చినా అభివృద్ధి మాత్రం చేయలేకపోయారన్నారు.

కాంగ్రెస్ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని, వారి వైఫల్యం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. బీజేపీ ఏర్పాటుచేసిన మూడు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని, ప్రజలు నష్టపోయారన్నారు. కేసీఆర్ అధికారం లేకపోతే ఉండలేరని, అందుకే అబద్ధాలు ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బహిరంగ సభలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాదంతో విజయం సాధిస్తా :కాలేరు వెంకటేష్

అంబర్ పేట, అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో అంబర్ పేట ప్రజల ఆదరాభిమానాలతో తిరిగి విజయం సాధిస్తానని, అంబర్పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం అయన తన ఎన్నికల ప్రచార యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని గత తొమ్మిదిన్నర ఏళ్ల కాలం నుండి ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వైపే ప్రజలు నిలబడుతున్నారని దేశంలోనే తెలంగాణ అభివృద్ధిని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన కేసీఆర్ కే ప్రజల విశ్వాసం దక్కుతుందని ఆయన అన్నారు బీ ఆర్ స్ మేనిఫెస్టో 2023 కు ప్రజల్లో విశేషమైన స్పందన లభిస్తోందని, తెలంగాణలో 100 సీట్లతో కేసీఆర్ విజయం పక్కాగా నిర్ణయం అయిపోయిందని బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని ఆయన అన్నారు.

అంబర్పేట్ నియోజకవర్గంలో గణనీయమైన పురోభివృద్ధిని సాధించి అన్ని రంగాల్లో తీర్చి దిద్దామని అనేక ప్రజా సమస్యలకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారి సహకారంతో అభివృద్ధి దిశగా మంచి ఘనకీర్తి సాధించామని వచ్చే ఎన్నికల్లో తన గెలుపుకు ఇవే బాటలు కానున్నాయని ఆయన అన్నారు కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మరోసారి అంబర్పేట్ లో తనకు పట్టం కడతాయని అందరి ఆశీర్వాదంతో తాను మంచి మెజారిటీ సాధిస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సెంటిమెంట్ పాదయాత్ర

సోమవారం ఉదయము ఆయన రామంతపూర్ వద్ద విశాల్ మార్కెట్ వద్ద తన పాదయాత్ర ప్రారంభించి శ్రీ రమణ చౌరస్తా చే నెంబర్ చౌరస్తాల మీదుగా తన పాదయాత్ర కొనసాగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచే పాదయాత్ర ప్రారంభించానని అదే సెంటిమెంట్ గా ఈరోజు ఇక్కడనుంచి యాత్ర ప్రారంభిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ పాదయాత్రలో ఆయన వెంట అంబర్ పేట కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్, బాగ్ అంబర్పేట కార్పొరేటర్ శ్రీమతి పద్మ వెంకటరెడ్డి సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి అంబర్పేట్ నియోజకవర్గ ఐదు డివిజన్ల పార్టీ అధ్యక్షులు చంద్రమోహన్ సిద్దార్థ ముదిరాజ్ మేడి ప్రసాద్, భీష్మ,కొమ్ము శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ పద్మా వెంకటేష్ సీనియర్ పార్టీ నాయకులు లవంగు ఆంజనేయులు మల్లేష్ యాదవ్ దయాకర్ యాదవ్ రామారావు నరసింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్ లింగారావు దిలీప్ అరుణ్ దాత్రిక ధర్మరాజు ఆమనూరు నతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గాయత్రి దేవిగా భక్తులకు దుర్గమ్మ దర్శనం

అమరావతి, అక్టోబర్ 16:విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు అమ్మవారి గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం 3 గంటల నుండి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి క్యూ లైన్ ల ద్వారా చేరుకుంటున్నారు.

సకల మంత్రాలకు మూలమైన శక్తిగా,సంధ్యా దేవత, వేదమాతగా కొలవబడే గాయత్రీ దేవిని కొలుచుకునేందుకు రెండు చేతులు కూడా చాలడం లేదు. ముక్తి, విదుమ, హేమలీల ధవళ వర్ణ లతో ప్రకాశిస్తున్న గాయత్రీ దేవి. పంచె ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన దేవి గాయత్రి దేవి. శిరస్సు యందు బ్రహ్మ, హృదయమందు విష్ణువు, సిఖ యందు రుద్రుడు ప్రకాశిస్తుండగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.

న్యూజీలండ్ సాధారణ ఎన్నికలలో గెలిచినందుకు శ్రీ క్రిస్టోఫర్ లక్సన్‌కు అభినందనలను తెలియజేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:న్యూజీలండ్ లో జరిగిన సాధారణ ఎన్నికల లో గెలిచి ప్రధాని గా ఎన్నుకొన్న శ్రీ క్రిస్టోఫర్ లక్సన్ కు ఆయన యొక్క పార్టీ గెలిచినందుకు గాను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందనల ను తెలియజేశారు.

"న్యూజీలండ్ సాధారణ ఎన్నికల లో ప్రధాని గా ఎన్నికైన శ్రీ ఏఇ:ష్ట్రతీతిబశ్రీబీలీనీనిఎజూ కు ఆయన యొక్క పార్టీ విజయాన్ని సాధించినందుకు గాను ఇవే నా హృదయ పూర్వక అభినందన లు. భారతదేశం – న్యూజీలండ్ సంబంధాల ను మరింత గా పటిష్టం చేయడం కోసం కలసి కృషి చేయాలని నేను ఆశపడుతున్నాను." అని పేర్కొన్నారు.

గ్లోబల్ మేరీటైమ్ ఇండియా సమిట్ 2023ను ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:భారతదేశం యొక్క సముద్ర సంబంధి బ్లూ ఇకానామీ తాలూకు దీర్ఘకాలిక నమూనా అయిన 'అమృత్ కాల్ విజన్ 2047' ను ఆవిష్కరించనున్న ప్రధాన మంత్రి23,000 కోట్ల రూపాయల కు పైచిలుకు విలువ కలిగిన ప్రాజెక్టుల ను ప్రారంభించడం, దేశ ప్రజల కు అంకితం చేయడం లతో పాటు శంకుస్థాపన చేయనున్న ప్రధాన మంత్రిగుజరాత్ లోని దీన్ దయాళ్ పోర్ట్ ఆథారిటీ లో టూనా టేక్ రా డీప్ డ్రాఫ్ట్ టర్మినల్ కు శంకుస్థాపన చేయనున్న ప్రధాన మంత్రి

4500 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో నిర్మాణమయ్యే టూనా టేక్ రా టర్మినల్ ఇండియా – మిడిల్ ఈస్ట్–యూరోప్ ఇకానామిక్ కారిడార్ (ఐఎమ్ఇఇసి) గుండా భారతదేశ వ్యాపారాని కి ఒక ప్రవేశ ద్వారం గా నిలువనుంది

సముద్ర సంబంధి రంగం లో ప్రపంచ మరియు జాతీయ భాగస్వామ్యాల కోసం ఉద్దేశించిన 300 లకు పైగా ఎంఒయులను కూడా ప్రధాన మంత్రి అంకితం చేస్తారు

దేశం లో జరగనున్న అతి పెద్దదైన సముద్ర సంబంధి కార్యక్రమం లో ప్రపంచం నలుమూల ల నుండి ప్రతినిధులు పాలుపంచుకోనున్నారు

గ్లోబల్ మేరీటైమ్ ఇండియా సమిట్ (జిఎమ్ఐఎస్) 2023 ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 అక్టోబరు 17 వ తేదీ నాడు ఉదయం సుమారు 10:30 గంటల వేళ కు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభించనున్నారు. ఈ శిఖర సమ్మేళనాన్ని అక్టోబరు 17 వ తేదీ మొదలుకొని 19 వ తేదీ వరకు ముంబయి లో ఎమ్ఎమ్ఆర్ డిఎ గ్రౌండ్స్ లో నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం లో ప్రధాన మంత్రి భారతదేశం సముద్ర సంబంధి బ్లూ ఇకానమి కోసం ఉద్దేశించినటువంటి దీర్ఘకాలిక నమూనా అయిన 'అమృత్ కాల్ విజన్ 2047' ను ఆవిష్కరించనున్నారు. ఈ నమూనా నౌకాశ్రయ సదుపాయాల ను పెంచడాని కి ఉద్దేశించిన వ్యూహాత్మక కార్యక్రమాల ను తెలియజేయడం తో పాటు, స్థిర ప్రాతిపదిక కలిగిన అభ్యాసాల ను ప్రోత్సహించడం, ఇంకా అంతర్జాతీయ సహకారాని కి మార్గాన్ని సుగమం చేయడం గురించి వ్యూహాత్మక కార్యక్రమాల కు రూపురేఖల ను తయారు చేస్తుంది. ఈ అత్యాధునిక ప్రణాళిక కు అనుగుణం గా, ప్రధాన మంత్రి భారతదేశ సముద్ర సంబంధి బ్లూ ఇకానామీ కి చెందిన 'అమృత్ కాల్ విజన్ 2047' తో సంబంధం కలిగిన 23,000 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రాజెక్టుల ను ప్రారంభించడం, దేశ ప్రజల కు అంకితం చేయడం తో పాటు శంకుస్థాపన కూడా చేస్తారు.

గుజరాత్ లోని దీన్ దయాళ్ పోర్ట్ ఆథారిటీ లో అన్ని రుతువుల లో కార్యకలాపాల ను నిర్వర్తించగలిగిన టూన్ టేక్ రా డీప్ డ్రాఫ్ట్ టర్మినల్ నిర్మాణాని కి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు; దీనిని 4,500 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో నిర్మించడం జరుగుతుంది. అత్యంత ఆధునికం గా ఉండే టటువంటి ఈ గ్రీన్ ఫీల్డ్ టర్మినల్ ను పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యం (పిపిపి) పద్ధతి లో అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఒక అంతర్జాతీయ వ్యాపార కేంద్రం గా రూపుదిద్దుకొనే అవకాశం ఉన్నటువంటి ఈ టర్మినల్ 18,000 కు పైగా ట్వంటీ–ఫూట్ ఈక్వివలెంట్ యూనిట్స్ (టిఇయు స్) కు పైగా సామర్థ్యం కలిగిన భావి తరం నౌకల ను హేండిల్ చేస్తుంది. ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరోప్ ఇకోనామిక్ కారిడార్ (ఐఎమ్ఇఇసి) గుండా భారతదేశం వ్యాపారాని కి ఒక ప్రవేశ ద్వారం గా కూడా పని చేస్తుంది. ఇదే కార్యక్రమం లో ప్రధాన మంత్రి సముద్ర రంగం లో ప్రపంచ మరియు జాతీయ భాగస్వామ్యాల కోసం 7 లక్షల కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన 300 కు పైచిలుకు అవగాహన పూర్వక ఒప్పంద పత్రాల (ఎంఒయు)ను కూడా అంకితం చేయనున్నారు.

ఈ శిఖర సమ్మేళనం దేశం లో అతి పెద్దదైనటువంటి సముద్ర సంబంధి కార్యక్రమం అని చెప్పాలి. దీనిలో యూరోప్, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఏశియా (మధ్య ఆసియా, మధ్య ప్రాచ్యం, ఇంకా బిఐఎమ్ ఎస్టిఇసి ప్రాంతం సహా) దేశాల కు ప్రాతినిధ్యం వహించేటటువంటి ప్రపంచ వ్యాప్త మంత్రులు పాలుపంచుకోనున్నారు. శిఖర సమ్మేళనం లో గ్లోబల్ సిఇఒ లు, వ్యాపార ప్రముఖులు, ఇన్వెస్టర్ లు, అధికారులు మరియు ప్రపంచ వ్యాప్తం గా ఇతర స్టేక్ హోల్డర్స్ కూడా పాల్గొంటారు. అదనం గా, భారతదేశం లోని అనేక రాష్ట్రాల కు ప్రాతినిధ్యం వహించే మంత్రులు మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా శిఖర సమ్మేళనం లో పాలుపంచుకొంటారు.

మూడు రోజుల శిఖర సమ్మేళనం లో రాబోయే కాలం లో నౌకాశ్రయాలు సహా సముద్ర సంబంధి అనేక విషయాల పై చర్చ మరియు సంప్రదింపులు జరగనున్నాయి. ఆయా విషయాల లో కర్బన ద్విఆక్సైడు యొక్క ఉద్గారాల ను తగ్గించడం; కోస్టల్ షిపింగ్ ఉ ఇన్ లాండ్ వాటర్ ట్రాన్స్ పోర్టేషన్; నౌక ల నిర్మాణం; రిపేర్ ఎండ్ రీసైకిలింగ్; ఫైనాన్స్, బీమా ఉ మధ్యవర్తిత్వం; మేరీటైమ్ క్లస్టర్స్; నూతన ఆవిష్కరణ లు మరియు సాంకేతిక విజ్ఞానం; సముద్ర రంగ సంబంధి సురక్ష మరియు భద్రత లకు తోడు సముద్ర సంబంధి పర్యటన రంగం వంటి ఇతర అంశాలు ఉన్నాయి. దేశం లోని సముద్ర రంగం లో పెట్టుబడి ని ఆకర్షించడం కోసం ఒక శ్రేష్ఠమైన వేదిక ను కూడా ఈ శిఖర సమ్మేళనం అందించనున్నది.

మొట్టమొదటి మేరిటైమ్ ఇండియా సమిట్ ను 2016 వ సంవత్సరం లో ముంబయి లో నిర్వహించడమైంది. రెండో మేరిటైమ్ సమిట్ ను 2021వ సంవత్సరం లో వర్చువల్ పద్ధతి లో నిర్వహించారు.

ఎన్నారై సొంత ఖర్చులతో ఆలయ భూమి పూజ

మహబూబాబాద్, అక్టోబర్ 16:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్నారై పాకనాటి సునీల్ రెడ్డి తన స్వంత ఖర్చులతో నిర్మిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డితో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయటం జరిగింది.వారు మాట్లాడుతూ మంత్రి గౌడ కులస్తుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు సమన్వయతో సమిష్టిగా పని చేసి, మంత్రి గెలుపుకు పనిచెయ్యాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, జలగం శేఖర్,గౌడ కుల సంఘం అధ్యక్షులు బొమ్మేర శ్రీనివాస్,బొమ్మేర సోమన్న, అనపురం రవి,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

నారీ శక్తి వందన్ అధినియమ్ మన దేశ ప్రజలకు నాయకత్వం వహించవలసిందంటూ మహిళలకు ఇచ్చిన ఒక పిలుపు: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:దేశం లో మహిళల సశక్తీకరణ అంశం లో నారీ శక్తి వందన్ అధినియమ్ కు ఉన్న ప్రాముఖ్యత ను గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖం గా ప్రకటించారు.

నారీ శక్తి వందన్ అధినియమ్ ను గురించి కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి వ్రాసిన ఒక వ్యాసాన్ని గురించి ప్రధాన మంత్రి కార్యాలయం ఎక్స్ మాధ్యం లో ఒక సందేశం లో ప్రస్తావిస్తూ, అందులో –

"ఇటీవల ఆమోదం లభించిన 'నారీ శక్తి వందన్ అధినియమ్' ఏ విధం గా సాధికారిత కల్పన కు ఒక సంకేతం గాను, అలాగే ఒక ఉజ్వలమైన భవిష్యత్తు దిశ లో మన దేశ ప్రజల ను ముందుకు తీసుకుపోవడం కోసం మహిళల కు ఇచ్చిన పిలుపు గాను ఉందో కేంద్ర మంత్రి శ్రీ ఏనితిబష్ట్రజీనితీవటటఎఎతీజూ వ్రాశారు." అని తెలిపింది.

భారీగా నగదు పట్టివేత.. 2.36 కోట్లు స్వాధీనం: కరీంనగర్ సీపీ సుబ్బరాయుడు

కరీంనగర్, అక్టోబర్ 16:ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి రవాణా చేస్తున్న నగదును కరీంనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మోడల్ కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం రవాణాను నిరోధించేందుకు చేపట్టిన వాహనాల తనిఖీల్లో 2. 36 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణ డివిజన్ లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు వాహన తనిఖీ చేపట్టారని తనిఖీల్లో భాగంగా టి ఎస్09 యుడి 5198 వాహనం లో సరైన పూర్తి ఆధారాలు లేని 2,36,48,494 రూపాయలను సీజ్ చేసామన్నారు.

ఎన్నికల నియమావళి ప్రకారంగా స్వాధీన పరుచుకున్నామని, వెంటనే స్థానిక రిటర్నింగ్ అధికారి మరియు ఆదాయ పన్నుశాఖ వారికి సమాచారమందించామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం రిటర్నింగ్ అధికారి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కి నగదును అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా పట్టుబడ్డ నగదు మొత్తం 2,84,67,452 రూపాయల నగదును సీజ్ చేసామన్నారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. పెద్ద మొత్తంలో నగదు పట్టుకోవడం లో కృషి చేసిన ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు , ఎస్ఐ చీనా నాయక్ , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్ , కానిస్టేబుల్ రవీందర్ మల్లయ్య లను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రిటర్నింగ్ అధికారి కె.మహేశ్వర్, ఏసీపీ టౌన్ నరేందర్ , టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె.రాంచందర్ రావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అహంకారం వల్లే కాంగ్రెస్ సర్వనాశనం : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, అక్టోబర్ 16:రేవంత్‌రెడ్డి అహంకారం వల్లే కాంగ్రెస్ పార్టీ సర్వనాశనమవుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బాలానగర్ రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నితీశ్‌రెడ్డితో పాటు 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో హైదరాబాద్ నగరం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సాధించిందని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని.. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కూకట్‌పల్లిలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ నేతలు అనత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, విజ్ఞత కలిగిన ప్రజలు బీఆర్ఎస్‌నే ఆదరిస్తారన్నారు.

చేసిన అభివృద్ధి కండ్లముందే కనబడుతుందని, ఎమ్మెల్యేగా చేసిన పనులను చూసి కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన నాయకులంతా కష్టపడి పనిచేయాలని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. మరలా సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు.

గణేశ్ టెంపుల్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం.. దగ్ధమైన బ్యాగుల దుకాణం

హైదరాబాద్, అక్టోబర్ 16:హైదరాబాద్ వనస్థలిపురంలోని గణేశ్ టెంపుల్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున గణేశ్ టెంపుల్ సమీపంలో ఉన్న ఓ బ్యాగుల దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షాప్ మొత్తానికి విస్తరించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఉదయం వేళ ప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు.

మరోసారి దీవిస్తే..ఐదేండ్లు మీకు సేవ చేస్తా : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, అక్టోబర్ 16: కరీంనగర్ నియోజకవర్గ చరిత్రలో ఒకసారి గెలిచిన వ్యక్తి మరోసారి గెలవలేదని, నన్ను నమ్మి మూడు సార్లు గెలిపించారని, ఈ పదవి నాదే అయినా మీరు పెట్టిన భిక్షేనని.. మరోసారి ఆశీర్వదిస్తే మరింత గొప్పగా పనిచేస్తానని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ పట్టణంలోని స్థానిక వద్మనాయక కళ్యాణ మంటపంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సంక్షేమ ఫలాలు భవిష్యత్ తరాలకు అందాలంటే మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులను బలోపేతం చేయాలన్నారు. కేసీఆర్ లేని తెలంగాణను ఊహించుకొలేమన్నారు. మనం తప్పు చేస్తే భవిష్యత్ తరాలు అంధకారం అవుతాయని తెలిపారు. పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టి మన సంపద దోచుకెళ్లాలని చూస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ 90 కు పైగా సీట్లు సాధించి అధికారంలోకి రానున్నమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం హామీలకే పరిమితం అని..కర్ణాటక లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. 45 రోజులు నా కోసం పనిచేస్తే 5 ఏళ్లు మీకోసం పనిచేస్తానని ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. పదవులు ఎన్ని వచ్చినా తను మారే వ్యక్తిని కాదని, పార్టీ కార్యకర్తలే మా బలం..మా ధైర్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాయకులు వాసాల రమేష్, పిట్టల రవీందర్, జమీల్, సాబీర్ పాషా, గంగుల ప్రదీప్, నేతికుంట హరీష్, గంగాధర చందు, కుల్దీప్, శౌకత్ అలీ, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ దేశీయ జలమార్గ రవాణా అనేది ఆట లోని నియమాల ను మార్చినట్లుగా రుజువు -ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:భారతదేశం లో అంతర్ దేశీయ జలమార్గాల ముఖచిత్రం లో చోటు చేసుకొన్న మార్పు తాలూకు ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ధ్రువపరచారు.

అంతర్ దేశీయ జల మార్గ రవాణా ను గురించి కేంద్ర మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ వ్రాసిన ఒక వ్యాసాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ, అంతర్ దేశీయ జల మార్గాలు ఒక పర్యావరణ మిత్రపూర్వకమైనటువంటి మరియు తక్కువ ఖర్చు తో కూడినటువంటి రవాణా సాధనం గా ఉన్నాయి అని పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి కార్యాలయం ఎక్స్ మాధ్యం లో ఒక సందేశాన్ని పోస్ట్ చేస్తూ, ఆ సందేశం లో –

"2014 సంవత్సరం అనంతర కాలం లో, అంతర్ దేశీయ జలమార్గాల సంబంధి రవాణా ఏ విధం గా ఆట నియమాల ను మార్చివేసేది గా రూపొందుతున్నదీ, పర్యావరణ అనుకూలమైనటువంటి మరియు తక్కువ ఖర్చు తో కూడినట ువంటి రవాణా సాధనం గా నిలు స్తున్నదీ కేంద్ర మంత్రి వివరిస్తున్నారు.

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పటాన్చెరువు నియోజికవర్గంలో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న నీల మధు ముదిరాజ్.

-బీఆర్ఎస్ తో నా బంధం ముగిసింది.
-పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేశా.
-కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినా.
-అయినా పార్టీ నా సేవలను గుర్తించలేదు..
-ఇక ప్రజలే అధిష్టానంగా ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం..
-నీలం మధు ముదిరాజ్.

సంగారెడ్డి అక్టోబర్ 16(నేటి నిజం ప్రతినిధి) 22 ఏండ్ల బీఆర్ఎస్ అనుబంధానికి నీలం మధు ముదిరాజ్ స్వస్తి పలికారు.

సోమవారం గుమ్మడిదల మండలం కొత్తపల్లి వేదికగా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ పెట్టిన 22 సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఒక సైనికుడి లాగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశానని ఆయన తెలిపారు.

2014లో పటాన్ చెరు జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయడానికి అభ్యర్థులు సైతం లేని సమయంలో పోటీ చేసి గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా నా స్వగ్రామం చిట్కుల్ లో రెండు ఎంపీటీసీలను గెలిపించానని అందులో మా అమ్మ రాధమ్మ ఉన్నారని స్పష్టం చేశారు. ఆ తర్వాత 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తన వంతుగా కృషి చేశానన్నారు.గత నాలుగైదు ఏండ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా పార్టీ అభ్యున్నతి కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లానని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన ఆస్తులను సైతం అమ్మి కార్యక్రమాలు నిర్వహించానన్నారు. అయినా బీఆర్ఎస్ పార్టీ కనీసం తన సేవలను గుర్తించకపోవడం, పార్టీ అభ్యర్థిగా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

పార్టీ కార్యక్రమాల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారం నిర్వహిస్తే ఓర్వలేని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తనపై అక్రమంగా కేసులు బనాయించడమే కాకుండా తాను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం

చింపివేశారని అయినా సమయమనంతో పార్టీ అభివృద్ధి కోసం శ్రమించానని వెల్లడించారు.బహుజన జాతి బిడ్డలు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం వచ్చినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి పోటీలో ఉంటున్నట్టు ప్రకటించారు.

ప్రజల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పాదయాత్ర వేదికగా ఆయన ప్రకటించారు.

సబ్బండ వర్ణాల సంక్షేమానికి కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలి : మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ,, అక్టోబర్ 16: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. సోమవారం నల్లగొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్ మరో ఐదేండ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడా లేదని గుర్తు చేశారు. రైతు బీమాకు సమానంగా కేసీఆర్ బీమా అందించడం సంతోషకరమన్నారు.రైతులపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనంగా మరోసారి రైతుబంధు మొత్తాన్ని పెంచారన్నారు. వచ్చే ఐదేళ్లల్లో రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు 16వేలు చేయబోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా చేయకపోయినా దాన్ని లెక్కచేయకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు.

మహిళా సంక్షేమం కోసం మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, పెన్షనర్లకు, కుల వృత్తులకు పెన్షన్ మార్చి నెల నుంచి 3016 సంవత్సరానికి 500లు పెంచుతూ ఐదేళ్లల్లో 5వేల రూపాయలు, వికలాంగులకు 6వేల వరకు పెంచడం దేశానికే మార్గదర్శకంగా ఉందన్నారు. అగ్రవర్ణాల్లోని పేద పిల్లలకు కూడా రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టాలనుకోవడం మంచి నిర్ణయం అన్నారు.

అసైన్డ్ ల్యాండ్ పట్టాదారులకు సంపూర్ణమైన హక్కులు కల్పించాలని ఆలోచనతో ఉన్నారని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లాలనే యోచనతో ముఖ్యమంత్రి ముందుకెళ్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ

హైదరాబాద్, అక్టోబర్ 16: నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య సిబ్బందికి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సౌత్‌జోన్, సౌత్‌ఈస్ట్, ఈస్ట్‌సౌత్, సౌత్‌వెస్ట్, సెంట్రల్ జోన్‌తో పాటు టాస్క్‌ఫోర్స్ విభాగాలకు చెందిన ఆయన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో సీపీ సమీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై సిబ్బందితో ఆయన చర్చించారు. ఏ, బీ, సీ కేటగిరి పోలీస్‌స్టేషన్లు, ఆయా ఠాణాలకు మంజూరైన సిబ్బంది సంఖ్య, ఎన్నికల విధుల్లో ఎంత మంది పాల్గొంటున్నారు.. వారి విధులు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో నగదు, లిక్కర్, డ్రగ్స్, బంగారం, వెండి ఆభరణాలతోపాటు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలించే ఇతర వస్తువులు ఎంత వరకు పట్టుకున్నారు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కడక్కడ చేపడుతున్నారని ఆరా తీశారు.

నాన్‌బెయిలబుల్ వారెంట్ల ఎగ్జిక్యూషన్, బైండోవర్, ఆయుధాల డిపాజిట్, అసాంఘిక శక్తులపై తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని, శాంతి భద్రలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోడల్ కోడ్ అప్ కండక్ట్‌ను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని, సిబ్బందికి ఉన్న సందేహాలను సీపీ నివృత్తి చేశారు. గత 15 రోజుల్లో పనితీరుపై టాస్క్‌ఫోర్స్ నుంచి రివ్యూ తీసుకున్నారు. నగర కమిషనరేట్ పరిధిలోని 15 నియోజకవర్గాలకు 90 ఫ్లైయింగ్ స్క్వాడ్‌ను కేటాయించి వారి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు సీపీ విక్రమ్ సింగ్‌మాన్, అదనపు సీపీ(ఎస్బీ) విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పథకాలు బద్ధకస్తులను తయారు చేస్తాయా?

హైదరాబాద్ అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి పేదలకు ఉపయోగపడే ఉచిత పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టింది. దేశంలో పలు రాష్ట్రాలు ఈ పథకాలను అనుసరిస్తున్నాయి కూడా. చివరకు కేంద్రం కూడా రైతు బంధు, ఇంటింటికీ తాగునీరు (మిషన్ భగీరథ) పథకాలను కాపీ కొట్టి దేశమంతా అమలు చేస్తోంది. రైతు బంధు పథకంతో రైతులు బద్ధకంగా తయారయ్యారా? లేదే! ప్రస్తుతం దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ. ఉచిత పథకాలు బద్ధకస్తులను తయారు చేస్తే దేశానికి అన్నం పెట్టే స్థాయిలో ధాన్యం ఎలా ఉత్పత్తి అవుతుంది? తెలంగాణలో దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం నమోదు అయింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. ఈ పథకాల వల్ల బద్ధకస్తులు తయారయితే దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణలో ఎలా వస్తుంది? రాష్ట్ర ఆదాయం ఏటేటా పెరుగుతూనే ఉంది కానీ తగ్గడం లేదు కదా? కరోనాను సైతం తట్టుకొని రాష్ట్రం నిలబడింది. ఆదాయం పెరుగుతూ ఉంది. ఉచిత పథకాలపై విమర్శలు చేసేవారి ఆలోచనలు తప్పు అని రుజువు అయినట్టే కదా.

దళిత బంధు ద్వారా బాగుపడ్డ ఓ కుటుంబాన్ని ఓ రైతు మిత్రుడు యూట్యూబ్‌లో పరిచయం చేశాడు. ఆ వీడియోలో చూస్తే.. దళిత బంధు ద్వారా ప్రభుత్వం ఇచ్చిన పది లక్షలతో ఏడు బర్రెలు కొని పాల వ్యాపారం చేస్తూ, ఏడాదిలో వచ్చిన ఆదాయంతో మరిన్ని ఆవులు కొన్నదా కుటుంబం. కుటుంబం మొత్తం పనిలో ఉంది. దళిత బంధు ద్వారా ఆ కుటుంబం బద్ధకస్తులుగా మారలేదు. మొత్తం కుటుంబం ఉపాధి పొందడమే కాదు తాము సంపాదించిన డబ్బుతో ఇంటి అవసరాలకు వస్తువులు కొన్నప్పుడు ఆటోమేటిక్‌గా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది.

పేదరికం వల్ల ఆరవ తరగతి నుంచే చదువు మానేసిన నా బాల్యమిత్రుడు గౌడ్. తాను కల్లు దుకాణంలో పని చేసినా చదువు విలువ తెలుసుకొని ముగ్గురు ఆడపిల్లలను ఇంజనీరింగ్ చదివించాడు. ఆరేళ్ళ క్రితం బీసీలకు కూడా విదేశీ విద్యా పథకం వస్తే వానికి చెప్పాను. ఏదో చూద్దాంలే అని దరఖాస్తు చేశాడు కానీ వస్తుంది అని నమ్మకం ఏమాత్రం లేదు. రూ.20 లక్షలు మంజూరు అయ్యాయి. అంత పెద్ద మొత్తం తన ఖాతాలో చూడడం అతనికి అదే మొదటి సారి. 'ఇంతేసి డబ్బు ప్రభుత్వం నాకెందుకు ఇచ్చింది? ప్రభుత్వానికి ఏం లాభం?' అంటూ ఆ మిత్రుడు ఆశ్చర్య పోయి చాలా సేపు చర్చించాడు.

'ఇలాంటి పథకాల వల్ల వ్యక్తిగతంగా మీ కుటుంబం ప్రయోజనం పొందడమే కాదు, రాష్ట్రానికి కూడా ప్రయోజనం. ఒక కుటుంబం బాగుపడాలి అని తల్లి తండ్రులు చాలా కష్టపడి పిల్లలను చదివిస్తారు, దీని వల్ల ఆ పిల్లలకు మంచి ఉపాధి లభిస్తే ఆ కుటుంబం బాగుపడుతుంది. మొత్తం రాష్ట్రాన్ని ఓ కుటుంబంగా భావిస్తే, మీ అమ్మాయి చదువు కోసం ప్రభుత్వం 20 లక్షలు ఖర్చు చేసింది. రెండేళ్ల తరువాత మీ అమ్మాయి అమెరికాలో డాలర్లు సంపాదించి పంపిస్తే, ఆ డబ్బుతో నువ్వు మంచి జీవితం గడపడం, ఇల్లు కట్టడం లాంటివి చేస్తావు. నువ్వు ఇల్లు కట్టినా, కొన్నా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం లభిస్తుంది. ఇలాంటి పథకాల వల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది

తప్పు తగ్గదు' అని వివరించాను. ఆరేళ్ళ క్రితం ప్రభుత్వ పథకంతో ఒక అమ్మాయి విదేశాలకు వెళితే, ఆ అమ్మాయి సహకారంతో మిగిలిన ఇద్దరు చెల్లెళ్లు కూడా విదేశాలకు వెళ్లారు. ఇలా విదేశాలకు వెళ్లిన ఎన్నో కుటుంబాలు ఉన్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా వేలాది చెరువుల్లో చేప పిల్లలు వదిలారు. వీటి వల్ల చెరువులపై ఆధారపడిన వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడింది. అదే విధంగా బర్రెలు, గొర్రెలు పంచారు. వాటి వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంత బలపడిందో గ్రామాలకు వెళితే తెలుస్తుంది. తెలంగాణ ఏర్పడక ముందు గ్రామీణ ప్రాంతాల్లో నైరాశ్యం కనిపించేది. రైతుల ఆత్మహత్యలు సర్వసాధారణం. కానీ ఇప్పుడు హైదరాబాద్‌కు వంద కిలో మీటర్ల వరకు ఎకరం కోటి చెబుతున్నారు. ఏ మూలకు వెళ్లినా ఎకరం అరకోటి పలుకుతుంది. ఒక వైపు రైతు బంధు మరో వైపు పొలం విలువ పెరగడంతో రైతుల జీవితాల్లో గొప్ప మార్పు కనిపిస్తోంది.

చివరకు ఇంటికే పరిమితం అయ్యే వృద్ధులకు ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ కూడాగ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. నెల నెలా రూ.2,016 రావడంతో వారు ఆత్మ విశ్వాసంతో బతుకుతున్నారు. ఆ రెండు వేలతో కిరాణా షాప్ లో ఏమైనా కొంటారు, మెడికల్ షాప్‌లో మందులు కొంటారు. పెన్షన్లు వచ్చినప్పుడు గ్రామాల్లో ఆ మేరకు అమ్మకాలు, కొనుగోళ్లు పెరుగుతున్నాయి. దాంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు పడుతుంది. రైతు బంధు అమలు తరువాత రైతులు పొలం అమ్మడానికి ఇష్టపడడం లేదు. రైతుల ఆత్మహత్యలు మాయం అయ్యాయి. తెలంగాణలో పదేళ్ల క్రితం గ్రామాలూ ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో చూస్తే ఈ పథకాలు బద్ధకస్తులను తయారు చేస్తున్నాయా? గ్రామాలు, కుటుంబాలు కళకళలాడేట్టు చేస్తున్నాయా? అందరికీ అర్థం అవుతుంది.

గతంలో సిరిసిల్ల ప్రాంతంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు బాధ కలిగించేవి. బతుకమ్మ చీరలు వారి జీవితాలను మార్చేశాయి. బతుకమ్మ చీరల్లో రాజకీయం చూసే వారు చీరలను తగలబెట్టి మురిసిపోవచ్చు కానీ చేనేత కార్మికుల్లో, పేదల్లో ఆ చీరలు కలిగించే ఆనందం చూసే వారికి తెలుస్తుంది.

పెద్ద పెద్ద పారిశ్రామిక కుటుంబాలకు వేల కోట్ల రూపాయల రుణాలను రైట్ ఆఫ్ చేసిన దేశ పాలకులు సైతం ఉచిత పథకాలను విమర్శిస్తున్నారు. తమకు అందని ఉచిత పథకం ఏదైనా వృథానే అనిపించడం మామూలే కానీ ఉచిత పథకాలు తెలంగాణ గ్రామీణ స్వరూపాన్ని మార్చేశాయి. దళిత బంధు, రైతు బంధు, పెన్షన్లు, చేపలు, బర్లు, గొర్రెలు వంటి ఈ పథకాలన్నీ కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి.ఉమ్మడి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలోని ఓ గ్రామంలో అప్పటి కలెక్టర్ ఇంటింటికీ సురక్షితమైన తాగునీటిని అందించి, కొంత కాలం తరువాత ఆ గ్రామంలో మార్పులపై అధ్యయనం చేయించారు. సురక్షితమైన నీటి వల్ల ఆ గ్రామంలోని కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడింది. ఎలా అంటే అంతకు ముందు తాగునీళ్లు బాగా లేక తరుచుగా రోగాల పాలు అయ్యేవారు. రోగం వచ్చినప్పుడు వైద్యానికి ఖర్చు, దీనికి తోడు కూలీ పనికి డుమ్మా. దానితో ఆదాయం పడిపోయేది. సురక్షితమైన నీటి వల్ల ఆరోగ్యంతో పాటు ఆదాయమూ పెరిగింది. తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ మంచినీరు సరఫరా ప్రభావం.. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం పెరుగుదలపై ఉంది. మేధావుల విమర్శలు, సన్నాయి నొక్కులు ఎలా ఉన్నా, తెలంగాణ ఆదాయం పెరుగుతూనే ఉంటుంది. మరిన్ని ఉచిత పథకాలు వస్తాయి. మరింత ఆదాయం పెరుగుతుంది. ఇది ఖాయం.గతంలో సిరిసిల్ల ప్రాంతంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు బాధ కలిగించేవి. బతుకమ్మ చీరలు వారి జీవితాలను మార్చేశాయి. బతుకమ్మ చీరల్లో రాజకీయం చూసే వారు చీరలను తగలబెట్టి మురిసిపోవచ్చు కానీ చేనేత కార్మికుల్లో, పేదల్లో ఆ చీరలు కలిగించే ఆనందం చూసే వారికి తెలుస్తుంది.

హనుమకొండ జిల్లాలో మూడు క్వింటాళ్ల గంజాయి పట్టివేత

హన్మకొండ, అక్టోబర్ 16: (నేటినిజం ప్రతినిధి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికల్‌పేట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు 3 క్వింటాళ్ల గంజాయిని పట్టుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా డీసీఎంను మొత్తం ఖాళీగా ఉంచి, పైభాగంలో పరదా కప్పి ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి గంజాయిని తరలిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు ఎల్కతుర్తి పోలీసులు పెంచికల్‌పేట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేయగా భారీగా గంజాయి పట్టుబడింది.

ఎస్సై రాజుకుమార్, సిబ్బంది పట్టుబడిన వ్యాన్‌ను, గంజాయిని స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ జగత్‌సింగ్ అక్కడికి చేరుకొని పోలీసు అధికారులతో మాట్లాడి పట్టుబడిన గంజాయికి పంచనామా నిర్వహించారు. గంజాయిని తూకం వేయగా సుమారు 3క్వింటాళ్ల వరకు ఉంది. అనంతరం గంజాయి తరలిస్తున్న వ్యాన్ డ్రైవర్, క్లీనర్‌తో పాటు వ్యాన్‌ను పోలీసుస్టేషన్‌కు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మధుయాష్కీ ఇంట్లో కాంగ్రెస్ మాజీ ఎంపీల భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీలు సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ ఇంట్లో మాజీ ఎంపీలు సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, రాజయ్య భేటీ అయ్యారు. ఉద్యమం సమయంలో పని చేసిన తమకు తొలి జాబితాలో టికెట్ కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

టికెట్ల కేటాయింపు విషయంలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఇవాళ సమావేశమైన మాజీ ఎంపీలు ఎల్బీనగర్ టికెట్‌ను మధుయాష్కీ ఆశిస్తుండగా.. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ టికెట్ ఆశిస్తున్నారు.

చెరువులో దూకి ఉపాధ్యాయురాలు ఆత్మ హత్య..

ఆదిలాబాద్, అక్టోబర్ 16: మంచిర్యాల జిల్లా, చెన్నూరు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు తిరుమల (35) సోమవారం స్థానిక పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పాఠశాల సిబ్బంది కారణంగానే తిరుమల ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని వెలికి తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ల్యాప్‌టాప్ దిగుమతులపై ఆంక్షలు విధించబోం : భారత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: పరిశ్రమ వర్గాలతో పాటు అమెరికా నుంచి విమర్శలు రావడంతో ల్యాప్‌టాప్ దిగుమతులపై ఆంక్షలు విధించాలనే ప్రతిపాదనపై భారత్ వెనక్కి తగ్గింది. ల్యాప్‌టాప్ దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించదని వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్‌వల్ వెల్లడించారు. దిగుమతిదారులు ప్రస్తుత పరిస్థితులను నిశితంగా గమనించాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు.

భారత్‌లో విశ్వనీయత కలిగిన హార్డ్‌వేర్, సిస్టమ్స్ ప్రవేశించాలనే లక్ష్యంతో ఆగస్ట్ 3న ప్రకటించిన దిగుమతి లైసెన్సింగ్ విధానం పరిశ్రమ వర్గాల నుంచి విమర్శలు ఎదురవడంతో మూడు నెలలు ఆలస్యమైంది. ప్రభుత్వ ప్రతిపాదన డెల్, యాపిల్, శాంసంగ్, లెనోవా వంటి కంపెనీలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

పరిశ్రమ వర్గాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని, ల్యాప్‌టాప్ దిగుమతులపై అక్టోబర్ మాసాంతానికి నూతన ఉత్తర్వులు వెలువడతాయని విదేశీ వర్తక డైరెక్టరేట్ జనరల్ సంతోష్ కుమార్ సారంగి పేర్కొంది. నూతన ప్రతిపాదనలకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించలేదు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటనతో హర్షాతిరేకాలు

హైదరాబాద్, అక్టోబర్ 16:ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. జై తెలంగాణ.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటనతోనే పార్టీ విజయం ఖాయమైందని.. ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయ్యిందని కొత్తపేట మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి తెలిపారు. కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోహన్‌నగర్ చౌరస్తాలో సంబురాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ అమోదయోగ్యమైన మేనిఫెస్టోను ప్రజల ముందుకు సీఎం కేసీఆర్ తెచ్చారన్నారు. పేదల ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తేలిందని, రాబోయే ఎన్నికల్లో ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఘన విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగిరి ఉదయ్ గౌడ్, జహీర్‌ఖాన్, బొగ్గారపు వరుణ్‌చంద్ర, ఇటిక్యాల యాదగిరి, తాళ్ల శ్రీశైలం గౌడ్, ఆర్. కన్నయ్య ముదిరాజ్, జోగు కృష్ణ, జోగు నాగేశ్, నిఖిల్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటన తెలంగాణలో హ్యాట్రిక్ విజయానికి సంకేతమని గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవానీప్రవీణ్‌కుమార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. గడ్డిఅన్నారం డివిజన్ పీఅండ్‌టీ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయక

సంక్షేమ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలి

హైదరాబాద్, అక్టోబర్ 16: బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ.. నరన్వతిగూడ, లేమూరు, అగర్‌మియగూడ, తిమ్మాపూరు, బైకరికంచె, బైరాగిగూడ, తదితర గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, వట్నాల ఈశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గంగాపురం గోపాల్‌రెడ్డి, పరంజ్యోతి రాము ముదిరాజ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, రామకృష్ణ, భిక్షపతి, సురేందర్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, రేవంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రాములు, యాదయ్య, శ్రీనివాస్, స్వామి, సుధాకర్, యాదగిరి, సత్యనారాయణరెడ్డి, నర్సింహ, రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహేశ్వరం, అక్టోబర్ 15: మంత్రి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికునివలే పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ తెలిపారు. ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి సత్యనారాయణ ఫంక్షన్‌హాల్‌లో మహేశ్వరం గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలే మంత్రి సబితా ఇంద్రారెడ్డికి బలం, బలగం అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని.. భారీ మెజార్టీతో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించి మరోసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు పొల్కం బాలయ్య, కడమోని ప్రభాకర్, నాయకులు మీనాజ్‌పటేల్, మునగపాటి నవీన్, ఎంఏ సమీర్, ఎస్‌కే ఆజాం, మనోహర్, బాల్‌రాజ్, సంజీవ, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గాజాను ఆక్రమించడం పెద్ద తప్పే.. ఇజ్రాయెల్‌కు బైడెన్ స్ట్రాంగ్ వార్నింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంపై అమెరికా తన వైఖరి మార్చుకుంది. హమాస్ దాడులు ప్రారంభం కాగానే ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం పూర్తి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అండగా ఉంటామని అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఇజ్రాయెల్‌పై జరిగిన దాడులను శత్రువులెవరూ ఉపయోగించుకోవద్దని హెచ్చరించారు కూడా. ఈ క్రమంలో హమాస్‌తో పోరాడటానికి ఇజ్రాయెల్‌కు బైడెన్ అన్నిరకాలుగా సహాయ సహకారాలూ అందిస్తూ వచ్చారు. అయితే, ఇప్పుడు ఉన్నట్టుండి బైడెన్ మాట మార్చారు.

గాజాపై భూదాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్‌కు బైడెన్ తాజాగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గాజా స్ట్రిప్ ను ఆక్రమించొద్దంటూ ఆ దేశ (ఇజ్రాయెల్) అధ్యక్షుడిని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లో హమాస్ దాడుల కారణంగా ఇప్పటి వరకూ మొత్తం 1400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అందులో 30 మంది దాకా అమెరికన్ పౌరులు కూడా ఉన్నారు. ఈ క్రమంలో సీబీఎన్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బైడెన్ మాట్లాడుతూ.. గాజా స్ట్రిప్‌ను పూర్తి స్థాయిలో ఆక్రమించుకోవడాన్ని తాము సమర్థించబోమని స్పష్టం చేశారు. గాజాను ఆక్రమించడం చాలా పెద్ద తప్పే అవుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

'గాజాలో ఏం జరుగుతోందో నా కోణంలో చెప్పాలంటే.. అక్కడి పాలస్తీనా ప్రజలందరికీ హమాస్ ఉగ్రవాద సంస్థ ప్రాతినిధ్యం వహించదు. కాబట్టి గాజా స్ట్రిప్‌ను ఇజ్రాయెల్ మళ్లీ ఆక్రమించుకుంటే అది పెద్ద తప్పే అవుతుంది. ఇజ్రాయెల్ యుద్ధ నియమాలకు వ్యతిరేకంగా ముందుకు వెళ్లదని నేను విశ్వసిస్తున్నాను' అని బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే, ఆ ప్రాంతంలో ఉగ్రవాదులను ఏరిపారేయాల్సిన అవసరం చాలా ఉందని బైడెన్ అభిప్రాయపడ్డారు.

గాజాపై బాంబు దాడులు ఆపకపోతే తాము యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని ఇజ్రాయెల్‌ను ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి ద్వారా ఇజ్రాయెల్‌కు ఇరాన్ ఓ ప్రైవేటు సందేశం పంపిందని జెరూసలేం పోస్టు ఆదివారం వెల్లడించింది. గాజాపై ఇజ్రాయెల్ సైన్యం బాంబు దాడులు ఆపాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని ఇరాన్ అందులో హెచ్చరించింది. ఐరాస సమన్వయకర్త టోర్ వెన్నెస్‌ల్యాండ్‌ను ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి హుస్సేన్ లెబనాన్ రాజధాని బీరుట్‌లో కలిసారు. యుద్ధ పరిస్థితిపై చర్చించారు.

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

మెదక్, అక్టోబర్ 14:(నేటినిజం ప్రతినిధి): మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి అన్ని పార్టీల నాయకుల మద్దతు రోజురోజుకు పెరుగుతున్నది. ఎమ్మెల్యేగా పద్మా దేవేందర్ రెడ్డి గెలిపిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్ని పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని 21 వార్డు బీజేపీ పార్టీకి చెందిన కౌన్సిలర్ నిర్మల ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కౌన్సిలర్‌తో పాటు 60 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆంఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని ఫరీద్ పూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 80 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సౌందర్య, ఉప సర్పంచ్ వెంకటి, ఎంపీటీసీ రాజయ్య, బ్రహ్మం, నాయకులు సిద్దు, బాబు, బ్రహ్మం,బాలయ్య, కృష్ణయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా దారుల అరెస్ట్.. 2 కిలోల గంజాయి స్వాధీనం

కరీంనగర్, అక్టోబర్ 16: నిషేధిత గంజాయి రవాణా చేస్తున్న నలుగురిని పెద్దపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

సోమవారం రైలు మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, సిబ్బంది తో కలిసి పెద్దపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని తనిఖీ చేసి వారి వద్ద ఉన్న 2కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ రవాణాకు పాల్పడుతున్న పెద్దపల్లి పట్టణానికి చెందిన ఇంతియాజ్, గౌస్ ఖాన్, బండి సాయి, మిత్ర చైతన్యలను అదుపులోకి తీసుకున్నారు.

చెడు అలవాట్లకు, గంజాయి కి బానిసై గంజాయి తను తాగడం కోసం మరియు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి పెద్దపల్లి ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్, యువత కి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు నిందితులు తెలిపినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై మహేందర్, కానిస్టేబుల్ శరత్ లను ఏసీపీ ఏడ్ల మహేష్, సీఐ అనిల్ అభినందించారు.

వైభవంగా జరుగుతున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమల అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

సోమవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉదయం బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

రాత్రి ఉభయదేవేరులతో కలిసి వైకుంఠనాథుని అలంకారంలో పెద శేష వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఆదిశేషుడు తన పడగనీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటారు. కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

వాహనసేవ సందర్భంగా నిర్వహించిన కళాబృంద ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

కాంగ్రెస్ ఓటుబ్యాంకు 10 -15 శాతం వరకు పెరిగింది : చింతా మోహన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఓటుబ్యాంకు 10-15 శాతం వరకు పెరిగిందని, తమతో పొత్తు పెట్టుకున్న పార్టీ అధికారంలోకి వస్తుందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ అన్నారు. సోమవారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, తమిళనాడు తరహాలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మారిందని, కాంగ్రెస్‌తో జత కట్టిన పార్టీ గెలవబోతుందని వ్యాఖ్యానించారు.

తెలుగుదేశం ? జనసేన పొత్తును ఆహ్వానిస్తున్నామని, కాంగ్రెస్‌తో కూడా కలిస్తే తప్పకుండా అధికారంలోకి వస్తారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని, 75 స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కేసు నమోదు చేయడం తప్పు అని, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని చింతా మోహన్ డిమాండ్ చేశారు.

తమ నేత రాహుల్ గాంధీని ఇబ్బంది పెట్టినట్టే ఇప్పుడు చంద్రబాబును ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కోర్టుల్లో రాజకీయ జోక్యం ఎక్కువగా కనిపిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. చంద్రబాబు మంచివాడని, వ్యక్తిగతంగా ఆయన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.

దేశంలో బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించేందుకు 2005లో రాజ్యాంగ సవరణ చేసింది కాంగ్రెస్ పార్టీయేనని చింతా మోహన్ గుర్తుచేశారు. 75 సంవత్సరాల్లో ఓబీసీలు రాజకీయంగా ముందుకు వెళ్లలేదని, వారికి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

అరెస్టు తర్వాత ఇప్పుడు ఆధారాల కోసం వెతుక్కుంటున్నారు

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

పల్నాడు అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఎలాంటి ఆధారాలు లేకుండా టీడీపీ అధినేత చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అరెస్టు తర్వాత ఇప్పుడు ఆధారాల కోసం అధికారులు వెతుక్కుంటున్నారన్నారు. చంద్రబాబుని జైల్లోనే అంత మొందించేందుకు కుట్ర జరుగుతోందని తమకు భయమేసోందని తెలిపారు. సీఎం జగన్‌ది నేర చరిత్ర కలిగిన కుటుంబమన్నారు. గతంలో ఎంపీ రఘురామని దారుణంగా కొట్టి వాళ్ళ సొంత డాక్టర్ల చేత ఎలాంటి దెబ్బలు తగలలేదు అని రిపోర్టు ఇప్పించారన్నారు. వ్యక్తులను, వ్యవస్థలను సీఎం జగన్ మేనేజ్ చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నేతపై వైసీపీ నేతలు అంబోతుల్లా మాట్లాడుతున్నారని.. నేరస్తులను ఎన్నుకోవడం సమాజానికి మంచి కాదన్నారు. తల్లి అనారోగ్యం సాకుగా చూపించి ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్నారన్నారు. చంద్రబాబును పరామర్శించడానికి కనీసం కుటుంబ సభ్యులకు కూడా సరైన సమయం ఇవ్వక పోవడం దారుణమని కనపర్తి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రచారంలోకి బీఆర్ఎస్

హైదరాబాద్, అక్టోబర్ 16:ఎన్నికల కదన రంగంలో బీఆర్ఎస్ సత్తా చాటుతున్నది. విపక్ష పార్టీలకు దిమ్మతిరిగే వ్యూహాలతో ప్రచారంలో దూసుకుపోతున్నది. అభ్యర్థుల ఎంపికలోనూ తలమునక లవుతున్న విపక్ష పార్టీలు, ప్రకటించిన కొన్ని స్థానాల్లోనే భగ్గుమంటున్న నేతలను సర్దిచెప్పుకోలేక ఎన్నికల క్షేత్రంలో ప్రజాదరణకు దూరంగా ఉన్న పరిస్థితి. అధికార పార్టీ మాత్రం ఆగస్టు 21వ తేదీనే అభ్యర్థులను ప్రకటించడం, అన్ని పార్టీల కంటే ముందుగానూ అభ్యర్థులకు బీ-ఫాంలు అందజేత, పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసి తనదైనశైలిలో ప్రచారంలో ముందు వరుసలో ఉన్నది. అంతేకాకుండా వచ్చే 45 రోజుల పాటు ప్రజల్లో ఉండటం, భారీ మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా అస్త్రశస్త్రాలతో కదనరంగంలోకి అభ్యర్థులను రంగంలోకి దింపింది. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలోకి దిగడం, ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలు, బీఫామ్స్ నింపే విషయంలో ఏం చేయాలి? ఏం చేయకూడదు అనే విషయంపై సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ అభ్యర్థులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. అంతా తమకే తెలుసు అన్నట్లు ప్రవర్తించొద్దంటూ చెప్పారు. హడావుడిలో బీఫామ్స్ తప్పుగా నింపొద్దని, ఆ తరువాత టెక్నికల్ ఇష్యూస్ వస్తాయని అలర్ట్ చేశారు. పార్టీకి సంబంధించి న్యాయ కోవిదులు ఉన్నారని, సమస్యలుంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నిక, ఎన్నికకు కొత్త నిబంధనలు వస్తున్నాయని, పార్టీకి అందుబాటులో ఉన్న న్యాయవాదులను సంప్రదించి అవసరమైన సాయం తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి బీఆర్ఎస్ పార్టీ గడిచిన పదేండ్లలో చేసిన అభివృద్ధి, పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు సీఎం కేసీఆర్ చెప్పారు. ప్రతి విషయంపై అభ్యర్థులు క్లారిటీతో ఉండాలన్నారు.

పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సూచించిన విధంగా రెట్టింపు ఉత్సాహంతో 45 రోజులపాటు ప్రజాక్షేత్రంలోకి దిగుతున్నారు. సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జలవిహార్‌లో పార్టీ జిల్లా బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలు, పార్టీ ముఖ్య నేతలతో 45 రోజుల ప్రణాళికలకు సంబంధించి బాధ్యతలు అప్పగిస్తారు. ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌చార్జిలను నియమించారు. డివిజన్‌కు రెండు పార్టీ కార్యాలయాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన వార్‌రూం కేంద్రం ర్యాలీలు, బహిరంగ సభలకు సంబంధించిన ముందస్తు అనుమతులు, అభ్యర్థుల ప్రచారం, నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయం, రోజువారీ ప్రచార శైలి, ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే ప్లాన్ తదితర అంశాలను రోజూవారీ నివేదిక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అందజేయడం లాంటి వాటితో భారీ మెజార్టీతో గెలిచేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.

23 లక్షల 73 వేల నగదును పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు...

మహబూబ్‌నగర్, అక్టోబర్ 16:మహబూబ్నగర్ పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో సోమవారం వన్టౌన్ సిఐ సైదులు ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో రూ.28.73 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే ఉదయ్ కుమార్, రవికుమార్ అనే ఇద్దరు వ్యక్తులు ఏలాంటి ధ్రువ పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనంపై 28 లక్షల 73 వేల రూపాయలు నగదును తరలిస్తుండగా అనుమానం వచ్చిన పోలీసులు తనిఖీ చేశారు. రెండు సంచులలో నగదు కనిపించడంతో వాటికి సంబంధించిన వివరాలను అడిగారు.. సరైన అధారాలు చూపకపోవడంతో మొత్త 28.73 లక్షలను సీజ్ చేశారు . అనంతరం సిఐ సైదులు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు కూడా 50 వేలకు మించి నగదు తరలించరాదని ఒకవేళ అంతకు మించిన డబ్బును తరలించినట్లు అయితే వాటికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు ఉండాలని తెలిపారు.

రూ.60 వేలు దాటిన బంగారం ధర.. వెండి కూడా..!

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా దేశీయ బులియన్ మార్కెట్లో బంగారానికి గిరాకీ తగ్గుతున్నది. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.350 తగ్గి రూ.60,150 వద్ద ముగిసిందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ పేర్కొంది. ఇంతకుముందు ట్రేడింగ్‌లో రూ.60,500 వద్ద ముగిసింది. మరోవైపు కిలో వెండి ధర రూ.300 తగ్గి రూ.74 వేల వద్ద నిలిచింది.

గ్లోబల్ మార్కెట్లలో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. ఔన్స్ బంగారం ధర 1912 డాలర్లు, ఔన్స్ వెండి 22.50 డాలర్లు పలుకుతున్నది. గత వారం వచ్చిన లాభాల నుంచి లబ్ధి పొందడంలో బంగారం వెనుకబడిందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ఫ్యూచర్స్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.393 తగ్గి రూ.59,015 వద్ద స్థిర పడింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో డిసెంబర్ బంగారం కాంట్రాక్ట్స్ ధర రూ.393 (0.66శాతం) తగ్గి రూ.59,015 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ బంగారం 0.83 శాతం తగ్గి 1925.40 డాలర్ల వద్ద ట్రేడయింది.

గంజాయి అక్రమ రవాణా దారుల అరెస్ట్.. 2 కిలోల గంజాయి స్వాధీనం

కరీంనగర్, అక్టోబర్ 16: నిషేధిత గంజాయి రవాణా చేస్తున్న నలుగురిని పెద్దపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రైలు మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, సిబ్బంది తో కలిసి పెద్దపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని తనిఖీ చేసి వారి వద్ద ఉన్న 2కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న పెద్దపల్లి పట్టణానికి చెందిన ఇంతియాజ్, గౌస్ ఖాన్, బండి సాయి, మిత్ర చైతన్యలను అదుపులోకి తీసుకున్నారు. చెడు అలవాట్లకు, గంజాయి కి బానిసై గంజాయి తను తాగడం కోసం మరియు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి పెద్దపల్లి ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్, యువత కి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు నిందితులు తెలిపినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై మహేందర్, కానిస్టేబుల్ శరత్ లను ఏసీపీ ఏడ్ల మహేష్, సీఐ అనిల్ అభినందించారు.

ఈ ఆహార పదార్థాలతో కడుపులో మంట నుంచి తక్షణ ఉపశమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:జీవనశైలి మార్పులతో కడుపులో వేడి, మంటతో పలువురు బాధపడుతుంటారు. డీహైడ్రేషన్, జీర్ణసమస్యలు కూడా ఈ పరిస్థితికి దారితీస్తుంటాయి.

కడుపులో మంట లక్షణాలను చూస్తే కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, మలబద్ధకం వంటి సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. జీర్ణక్రియను మెరుగపరిచి శరీరాన్ని చల్లబరిచే ఆహార పదార్థాలతో ఈ ఇబ్బందులను అధిగమించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

కడుపులో మంటకు కారణాలను పరిశీలిస్తే డీహైడ్రేషన్, స్పైసీ, నాన్ వెజిటేరియన్ డిష్‌లను అధికంగా తినడం, అపరిశుభ్రంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి ముందువరసలో ఉంటాయి. కొందరిలో కడుపులో వఅరటి పండును నిత్యం తీసుకుంటే ఇందులో ఉండే పోషకాలు శక్తిని ఇవ్వడంతో పాటు కడుపులో మంట లక్షణాల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఎసిడిటీని బ్యాలెన్స్ చేయడంలో అరటి పండ్లు సాయపడతాయి.

ఇక మజ్జిగ, దోసకాయ, కొబ్బరి నీళ్లు, పెరుగు నిత్యం తీసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

45 రోజులు మా కోసం పని చేయండి.. ఐదేళ్లు మీ కోసం పని చేస్తాం: మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 16:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ కోసం నాడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారని, అప్పటి ప్రభుత్వానికి నచ్చకపోవడంతో తమను ఖాళీ చేయించిందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. సిరిసిల్లలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి చిహ్నమని, పార్టీ శాశ్వతంగా ఉండాలనే అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నేతలది మాత్రమే కాదని, ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తదని చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల సైన్యం ఉన్న పార్టీ అని, గులాబీ జెండా అంటే పేదల జెండా అని మంత్రి వ్యాఖ్యానించారు. కార్యకర్తల ఇంట్లో శుభకార్యాలు ఉంటే పార్టీ కార్యాలయాన్ని తక్కువ ఖర్చుతో ఇవ్వాలన్నారు. కార్యకర్తలు ఎప్పుడు సిరిసిల్లకు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాయ్ తాగి వెళ్లాలని మంత్రి సూచించారు. ప్రజావాణిలో ధరకాస్తులు ఇచ్చే వారు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇచ్చినా తీసుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యాలయంలో నాయకులు ప్రతి రోజు ప్రెస్ మీట్‌లు పెట్టాలని, అవతలి పార్టీ వాళ్లు ప్రెస్ మీట్ పెట్టి తిడితే వెంటనే ప్రెస్‌మీట్ పెట్టి కౌంటర్ ఇవ్వాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్, బీజేపీ బాస్‌లు ఢిల్లీలో ఉంటారని,మన బాస్ లు గల్లీలో ఉంటారని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి కాంగ్రెస్, బీజేపీ దుప్పటి కప్పుకున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కంటే ఎక్కువగా ప్రేమించిన వాళ్లకే ఓట్లు వస్తాయని, కేసీఆర్‌ను తిడితే రావని మంత్రి వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఖురాన్, భగవద్గీత, బైబిల్ లాగా చూడాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్, బీజేపీలను పొల్లుపొల్లుగా ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఓటర్‌లను ఒప్పించి, మెప్పించి ఓట్లు అడగాలన్నారు. కమలాకర్ కరీంనగర్ భీముడని, అయనకు మనం చెప్పేది ఏమీ లేదని, కచ్చితంగా గెలుస్తాడని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒక్క 45 రోజులు తమ కోసం పని చేయాలని, ఆ తర్వాత ఐదేళ్లు తాము మీ కోసం పని చేస్తామని కార్యకర్తలను కోరారు.

వారెవ్వా వార్నర్.. మరోసారి మనసులు గెలిచిన డేవిడ్ భాయ్

హైదరాబాద్, అక్టోబర్ 16: ఆస్ట్రేలియా విధ్వంసక ఓపెనర్ డేవిడ్ వార్నర్ మరోసారి అభిమానుల మనసులు దోచుకున్నాడు. ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటూ.. తోటి వాళ్లను అలరించే వార్నర్.. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన పోరులో గ్రౌండ్స్‌మన్ అవతారం ఎత్తాడు. లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లంక తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. ఈ సమయంలో తక్షణమే స్పందించిన మైదాన సిబ్బంది పిచ్‌ను కవర్లతో కప్పే ప్రయత్నం ప్రారంభించారు. ఆ సమయంలో మైదానం వీడుతున్న వార్నర్ గ్రౌండ్ సిబ్బందితో కలిసి కవర్స్ లాగేందుకు సహకరించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. ఆట పట్ల అతడికున్న నిబద్ధతకు అభిమానులు ఫిదా అవుతున్నారు.

రేవంత్‌పై నిరసనల వెల్లువ..

హైదరాబాద్, అక్టోబర్ 16:తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు ఏ రేవంత్ రెడ్డిపై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో వ్యతిరేకత, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ల నుంచి జూనియర్ల వరకూ ప్రతి ఒక్కరూ రేవంత్ తీరుపై మండి పడుతున్నారు. ఉమ్మడి ఏపీలో ఉన్నప్పుడు పార్టీలో కీలకంగా వ్యవహరించిన టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య రాజీనామాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డిని నెటిజన్లు, తెలంగాణ వాదులు తప్పుబడుతున్నారు.

తనకు మద్దతు పలకని వారిని రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ వాదులు వాపోతున్నారు. తాజాగా టీపీసీసీ కార్యదర్శిగా పని చేసిన కురువ విజయ్ కుమార్ భగ్గుమన్నారు. గద్వాల్ టికెట్ రూ.10 కోట్లు, ఐదెకరాల భూమికి అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అంతటితో ఆగకుండా గాంధీభవన్ వద్దే రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆందోళనకు దిగారు. 'నాడు ఓటుకు నోటు.. నేటు సీటుకు నోటు' అని పేర్కొంటూ తన అనుయాయులతో కలిసి గన్ పార్క్ వద్ద ఆందోళనకు దిగారు. రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతున్నదంటూ ఆరోపణలు గుప్పించారు. కనుక టీపీసీసీ అధ్యక్ష పదవి నుంచి రేవంత్ రెడ్డిని తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కురువ విజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టీపీసీసీ ప్రకటించడం కొసమెరుపు.

సిద్దిపేట కీర్తిని ప్రపంచపటంలో నిలబెట్టిన గొప్పనేత సీఎం కేసీఆర్ : హరీశ్‌రావు

సిద్దిపేట,అక్టోబర్ 16: సిద్దిపేట కీర్తిని ప్రపంచపటంలో నిలబెట్టిన గొప్ప నేత సీఎం కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో లక్ష మందితో సిద్దిపేట ప్రగతి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని, సీఎం కేసీఆర్ సభకు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అన్నిట్లో ముందుంది. అభ్యర్థుల ప్రకటనలో, మేనిఫెస్టో ప్రకటనలో గెలుపులో ముందుంటుందన్నారు. సిద్దిపేట మట్టి బిడ్డ కేసీఆర్ సిద్దిపేట జిల్లాను సాధించారన్నారు. స్వచ్ఛందంగా తరలివచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘనస్వాగతం పలకాలన్నారు. సాయంత్రం 4.45 గంటలు సిద్దిపేటకు హెలికాప్టర్‌లో సిరిసిల్ల నుంచి సిద్దిపేట సభకు వస్తారన్నారు. 5.30 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. 20వేల మంది విద్యార్థులు బైక్ ర్యాలీ ద్వారా స్వచ్ఛందంగా సభకు రానున్నారని, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, లాయర్లు, డాక్టర్లు అందరూ ఈ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిపక్షాల ఫ్యూజులు ఎగిరినయ్..

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల ఫ్యూజులు ఎగిరిపోయాయని.. ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజల హృదయాలు ఆనందంతో పొంగుతుంటే ప్రతిపక్షాల గుండెలు జారిపోయాయన్నారు. ముఖ్యమంత్రి కుటుంబ పెద్దలా ఆలోచించి ఆచితూచి మేనిఫెస్టోని తయారు చేశారని.. ఆసరా పెన్షన్ అయినా, దళిత బంధువైన, రైతుబంధు, రైతుబీమా అయినా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు నగదు పెంచి పేరు మార్చి ప్రవేశపెడతామని అంటున్నారని.. కాంగ్రెస్ పార్టీ తమ పథకాలను కాపీ కొట్టిందన్నారు. నమ్మకానికి మారుపేరు కేసీఆర్ అని.. నయవంచనకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ అంటూ విమర్శించారు. రానే రాదు కనే కాదు అన్న తెలంగాణను తెచ్చి చూపించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. అంత బాధ్యతగా తెలంగాణ పట్ల ఎవరు ఉండరని.. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా.. సౌభాగ్యలక్ష్మి వంటి పథకాలను మహిళ కోసం తెచ్చిన మహిళా పక్షపాతి కేసీఆర్ అన్నారు. ప్రతి నెల మహిళకు రూ.3వేలు ఇవ్వాలని సౌభాగ్యలక్ష్మి తేనున్నారన్నారు. గ్యాస్‌పొయ్యితో, గ్యాస్‌బండతో బీజేపీ సెగ పెట్టిందని, సిలిండర్‌ను రూ.400కే పేదలకు అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు.

ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అద్భుత పథకం..

సీఎం కేసీఆర్ మరో అద్భుతమైన పథకం ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టారని, గత పాలకులు ముక్కిపోయిన, కుళ్లిపోయిన బియ్యం ఇచ్చేవారని గుర్తు చేశారు. ఆసరా పెన్షన్లను రూ.5వేలకు పెంచడం దివ్యాంగులకు రూ.6వేలకు పెంచడం.. రైతుబంధుని రూ.16వేలకు పెంచుతూ మేనిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. మహిళలందరూ కొంగులు నడుముకు కట్టి నడవవే రామక్క బీఆర్ఎస్‌కు ఓటేద్దామని పాట రూపంలో ఉత్సాహంగా బీఆర్ఎస్‌కి మద్దతు తెలుపుతున్నారన్నారు. టికెట్లు ఇవ్వడంతో కాంగ్రెస్ నాయకుల నిజరూపం బయటపడుతున్నదని.. రూ.10కోట్లకు టికెట్ అమ్ముకుంటున్నారని.. ఐదు ఎకరాలకు టికెట్ అమ్ముకున్నారని ఢిల్లీలో గల్లీలో కాంగ్రెస్ నాయకులు నిరసనలు తెలుపుతున్నారన్నారు. కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు ఆ నాడు నోటుకు ఓటుకు అడ్డంగా దొరికితే.. ఈ రోజు నోట్లకి సీట్లు అమ్ముకుంటున్నారని గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చెబుతున్నారని విమర్శించారు.

ల్యాప్‌టాప్ దిగుమతులపై ఆంక్షలు విధించబోం : భారత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:పరిశ్రమ వర్గాలతో పాటు అమెరికా నుంచి విమర్శలు రావడంతో ల్యాప్‌టాప్ దిగుమతులపై (ఒజీజూబినీజూ ఎఎజూనీతీబిబ) ఆంక్షలు విధించాలనే ప్రతిపాదనపై భారత్ వెనక్కి తగ్గింది. ల్యాప్‌టాప్ దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించదని వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్‌వల్ వెల్లడించారు. దిగుమతిదారులు ప్రస్తుత పరిస్థితులను నిశితంగా గమనించాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు.

భారత్‌లో విశ్వనీయత కలిగిన హార్డ్‌వేర్, సిస్టమ్స్ ప్రవేశించాలనే లక్ష్యంతో ఆగస్ట్ 3న ప్రకటించిన దిగుమతి లైసెన్సింగ్ విధానం పరిశ్రమ వర్గాల నుంచి విమర్శలు ఎదురవడంతో మూడు నెలలు ఆలస్యమైంది. ప్రభుత్వ ప్రతిపాదన డెల్, యాపిల్, శాంసంగ్, లెనోవా వంటి కంపెనీలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

పరిశ్రమ వర్గాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని, ల్యాప్‌టాప్ దిగుమతులపై అక్టోబర్ మాసాంతానికి నూతన ఉత్తర్వులు వెలువడతాయని విదేశీ వర్తక డైరెక్టరేట్ జనరల్ సంతోష్ కుమార్ సారంగి పేర్కొంది. నూతన ప్రతిపాదనలకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించలేదు.

ఫిట్నెస్ టెస్టులే లేవు.. ఎలా గెలుస్తారు? పాక్ జట్టుపై వసీం అక్రమ్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్, అక్టోబర్ 16:బాబర్ ఆజమ్ సారథ్యంలోని పాకిస్తాన్ క్రికెట్ జట్టుపై దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ సంచలన ఆరోపణలు చేశాడు. అసలు పాక్ టీమ్‌లో ఫిట్నెస్ టెస్టు అనేదే నిర్వహించడం లేదని ఆరోపించాడు. భారత్‌తో మ్యాచ్‌లో ఫీల్డ్‌లో పాక్ ఆటగాళ్ల ఆట చూశాక అక్రమ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్‌తో మ్యాచ్‌లో దారుణ పరాజయం తర్వాత అక్రమ్ ఓ టీవీ ఛానెల్ వేదికగా స్పందిస్తూ.. 'ఈ జట్టు ఆటగాళ్ల ఫిట్నెస్‌పై నాకు ఆందోళనగా ఉంది. ప్రస్తుతం పాక్ టీమ్‌లో ఫిట్నెస్ టెస్టు లేదు. మిస్బా ఉల్ హక్ సారథిగా ఉన్నప్పుడు యో-యో టెస్టుతో ఇతర ఫిట్నెస్ టెస్టులను రెగ్యులర్‌గా నిర్వహించేవాళ్లు. ప్రొఫెషనల్ క్రికెటర్ తప్పకుండా నెలకు ఒకసారి అయినా ఫిట్నెస్ టెస్టులో పాల్గొనాలి. అలా చేయకుంటే మీకు ఇలాంటి ఫలితాలే (భారత్‌తో మ్యాచ్‌లో ఓటమిని ప్రస్తావిస్తూ) ఎదురవుతాయి..'అని అన్నాడు.

అంతేగాక అక్రమ్ పాకిస్తాన్ క్రికెట్ మేనేజ్‌మెంట్‌పైనా విమర్శలు గుప్పించాడు. 'గత మూడేండ్లలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు ముగ్గురు ఛైర్మన్లు మారారు. దీంతో ఆటగాళ్లలో కూడా అభద్రతాభావం పెరిగింది. తర్వాత సిరీస్‌లో మేం ఆడతామో లేదో అన్న భావన ఆటగాళ్లలో ఉంది. భారత్‌తో మ్యాచ్‌లో 154-2గా ఉన్న స్కోరు ఉన్నఫళంగా 191 పరుగులకే ఆలౌట్ అవడం చాలా నిరాశపరిచింది..' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

అహ్మదాబాద్ వేదికగా రెండ్రోజుల క్రితం భారత్ ? పాక్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్.. 42.5 ఓవర్లలో 191 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం భారత్.. లక్ష్యాన్ని మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి మరో 20 ఓవర్లు మిగిలుండగానే ఛేదించింది. ఈ విజయంతో భారత్.. వన్డే ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై ఆధిక్యాన్ని 8-0కు పెంచుకుంది.

రేవంత్.. జూపల్లికు అసమ్మతి సెగ.. టీపీసీసీపై భగ్గుమన్న నాగం

హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరం వేడెక్కుతున్నా కొద్దీ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు పెరుగుతున్నాయి. జనగామ టికెట్ దక్కక పోవడంతో 45 ఏండ్ల పాటు పార్టీలో పని చేసిన తనను అవమానించారంటూ మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడమే కాదు.. సోమవారం సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనూ అసమ్మతి సెగ మొదలైంది. ఆశించిన అసెంబ్లీ సెగ్మెంట్ల టికెట్లు రాని వారంతా ఒక్కటవుతున్నారు. మాజీ మంత్రి- నాగం జనార్ధన రెడ్డి, కొల్లాపూర్ నేత చింతలవల్లి జగదీశ్వర్ రావు ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామంలో అసమ్మతి నేతలు, కార్యకర్తలు సమావేశమయ్యారు.

అవకాశ వాది జూపల్లి క్రిష్ణారావు గెలిచిన తర్వాత పార్టీ మారరా? అని నాగం జనార్ధన రెడ్డి నిలదీశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలవడం వల్లే వచ్చారని, కోవర్ట్ రాజకీయం చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి జరిగిన అన్యాయానికి రేవంత్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీలో అన్యాయం జరిగిన నాయకులకు అండగా నిలిచి, కలిసి పోరాడతామని తేల్చి చెప్పారు. సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య, బీసీలను రేవంత్ అవమానించారని అన్నారు. మరో కాంగ్రెస్ నేత చింతలపల్లి జగదీశ్వర్ రావు మాట్లాడుతూ తనను రేవంత్ రెడ్డి మోసగించారని ఆరోపించారు. కొల్లాపూర్‌లో తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తానంటూ తేల్చేశారు. తద్వారా జూపల్లిని ఓడించి బుద్ధి చెబుతాం అని అన్నారు.

విరాట్ కోహ్లీ రేంజ్ మామూలుగా లేదు!

హైదరాబాద్, అక్టోబర్ 16: టీమ్ఇండియా స్టార్ విరాట్ కోహ్లీకి విశ్వవ్యాప్తంగా ఎంత ఫాలోయింగ్ ఉందో కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకుంటున్నా బుడ్డోడి నుంచి ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేయర్ల వరకు విరాట్‌ను అభిమానించే వారి సంఖ్య కోకొల్లలు. ఇక సామాజిక మాధ్యమాల్లో కోహ్లీ ఫాలోయింగ్ చూస్తూ మైండ్ బ్లాక్ కావ్సాలిందే. సోషల్ మీడియాలో 340 మిలియన్ల ఫాలోవర్లను సొంతం చేసుకున్న విరాట్.. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలో అవుతున్న మూడో క్రీడాకారుడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. కాగా.. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను భాగం చేయాలని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం నిర్ణయించగా.. ఒకవైపు దీనిపై తాజా, మాజీ క్రికెటర్లు స్పందిస్తుంటే.. లాస్ ఏంజెల్స్ ఒలింపిక్ స్పోర్ట్స్ డైరెక్టర్ నికోలో కాంప్రెనీ మాత్రం విరాట్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. 'నా స్నేహితుడు విరాట్ కోహ్లీ.. ఒలింపిక్స్‌లో భాగస్వామి కానున్నాడు. ఇది నాకు ఎంతో ఆనందాన్నిచ్చే విషయం. ప్రపంచంలో అత్యధిక మంది ఫాలో అవుతున్న క్రీడాకారుల్లో అతడు మూడో స్థానంలో ఉన్నాడు. లెబ్రాన్ జేమ్స్, టామ్ బ్రాడీ, టైగర్ వుడ్స్ వంటి ఎంతో మంది క్రీడా దిగ్గజాల కంటే.. విరాట్ చాలా ముందున్నాడు. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టడం చాలా సంతోషం' అని పేర్కొన్నాడు. దీనిపై సోషల్ మీడియాలో అభిమానులు భిన్నంగా స్పందిస్తున్నారు. మరో ఐదేండ్ల తర్వాత జరిగే ఒలింపిక్స్ వరకు విరాట్ కెరీర్ కొనసాగించకపోవచ్చని కొందరు కామెంట్ చేస్తే.. మరికొందరు మాత్రం విరాట్ ఫిట్‌నెస్‌కు వంక పెట్టడానికి లేదని.. అతడు తప్పక ఒలింపిక్స్‌లో ఎాలాంటాడ్‌ని అభిప్రాయపడుతున్నారు. క్రికెట్‌కు విరాట్ గ్లోబల్ అంబాసిడర్ అని అతడిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు.. బాలల హక్కుల కమిషన్ ఆదేశాలు

అమరావతి, అక్టోబర్ 16:దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలకు రాష్ట్ర విద్యా శాఖ ప్రకటించిన దసరా పండుగ సెలవులను విధిగా పాటించి తీరాలని కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఖచ్చితంగా చర్యలుంటాయని స్పష్టం చేస్తూ అందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ దసరా సెలవుల్లో విద్యా సంస్థలు తరగతులు నిర్వహించినా లేదా ఆలనన్ తరగతులు నిర్వహించినా తప్పక ఆయా పాఠశాలలుపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల, ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తే రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే మండల, జిల్లా స్థాయి విద్యా శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి తగు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఈమేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలో కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారని, మరికొన్ని విద్యా సంస్థలు మొబైల్ ఫోన్ ద్వారా హోం వర్క్ చేయమని పిల్లలను ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఫిర్యాదులున్నాయని పేర్కొన్నారు. ఎక్కడైనా పాఠశాలలు ప్రత్యేక తరగతులు, ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తే రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే మండల, జిల్లా స్థాయి విద్యా శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి తగు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఈమేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు నిద్ర లేకుండా చేసింది : ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 16:నిన్న సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు నిద్ర లేకుండా చేసింది. సబ్బండ వర్ణాల సంక్షేమం, స్వావలంబనే లక్ష్యంగా మ్యానిఫెస్టో ఉండటం హర్షణీయమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి(ఓఒం ఎవనిఎజీబివబష్ఠలిజీతీ ఖీవటటఎ) అన్నారు. సోమవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలు లబ్ది పొందేలా రూ.5లక్షల బీమా కల్పించడం, ఆసరా పెన్షన్స్‌ను దశల వారీగా రూ.5000, రైతుబంధు 15 వేల వరకు పెంచడం వంటివి గొప్ప నిర్ణయం అన్నారు. ఈ పదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలి. ఈ రెండు దఫాల్లో వేల కోట్ల రూపాయలు నియోజక అభివృద్ధి కోసం ఖర్చు చేశాం.

గతంలో 33 వేల మెజారిటీ ఇచ్చిన మీరు ఈసారి అంతకన్నా భారీ స్థాయిలో మెజార్టీ ఇచ్చి నన్ను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అద్భుతంగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14కు 14 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సీఎంకు జిల్లా ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: C.C.C. AT SECUNDERABAD
O.P.NO.424 OF 2019
Between;
Smt. Talari Lakshmi & others
...Petitioners
AND
Mr. G. Srinivas Reddy & Others
...Respondents.
To.
2. Mr. Kurva Ravinder, S/o. Mallappa (Driver of Crime Vehicle) Aged about: Major, Occ: Driver of TATA ACE R/o.H.No.1-152, Gotlapally Village, Peddemul, Vikarabad dist. T.S- 501 142.
NOTICE
Please take notice that in the above matter the Petitioners had filed a case against you (Respondent No.2) for compensation of Rs.**25,00,000/-** and the same is posted for your appearance on **18-10-2023.**
You are advised to appear on **18-10-2023.** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.
(BY THE ORDER OF THE COURT)
M/s. BANDI KALAVATHI REDDY (TS/1917/2012)
GODUGU KRISHNA (TS/1539/2017)
Advocates
H.No.3-12-126/1/405, P.S. Residency, P.S. Colony, Ramanthapur, Amberpet, Hyderabad-13.
Cell: 7675975689, 9959858035

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com